# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com

ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ | సంపుటి : 02 | సంచిక : 166 | గురువారం 22 - 10 - 2026 | వెల : 4/- | పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial



best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)


# మైసూరు దసరా
# ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

- చాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- కర్ణాటక సీఎం ఆహ్వానం మేరకు మైసూరు దసరా వేడుకలకు హాజరు
- రాష్ట్ర ప్రజల సుఖసంతోషాల కోసం అమ్మవారిని ప్రార్థించిన సీఎం
- మైసూరు రాజభవనం ఎదుట వైభవంగా దసరా ఉత్సవాలు
- బంగారు అంబారీలో చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తి
- భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నాడ హబ్బ ఉత్సవాలు
- దేశ, విదేశాలకు చెందిన ప్రముఖుల హాజరుతో వేడుకలకు ప్రత్యేక శోభ



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 21 :** కర్ణాటక రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే చారిత్రక మైసూరు దసరా ఉత్సవాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. కర్ణాటక సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలిచే ఈ ఉత్సవాలను వీక్షించేందుకు ముఖ్యమంత్రి మైసూరుకు చేరుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన.. ముందుగా మైసూరు ప్రజల ఆరాధ్య దైవమైన చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని.. ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మైసూరు రాజభవనం ఎదుట అత్యంత వైభవంగా నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.మైసూరు దసరా ఉత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ఉత్సవాల్లో అత్యంత ప్రధాన ఘట్టమైన జంబూ సవారిని ముఖ్యమంత్రి రేవంత్ - మిగతా 2 లో

### తెలంగాణకు బీసీ సీఎం
# కానీ ఇప్పుడే కాదు



- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 21 :** తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక - మిగతా 2 లో



## ఆ 5 గంటలు విద్యుత్ వినియోగం తగ్గించండి!

- కరెంట్ ఆదాపై అవగాహన కల్పించనున్న అధికారులు
- రాష్ట్రంలో ఎల్‌నినో ఎఫెక్ట్‌తో విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగి, మీటర్లు గిర్రున తిరుగుతున్నాయి
- నీళ్లు లేక విద్యుత్ ఉత్పత్తి కష్టంగా మారిన నేపథ్యంలో ఆదాపై అధికారులు దృష్టిపెట్టారు
- పీక్ అవర్స్‌లో విద్యుత్ వినియోగం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 21 :** ఎల్‌నినో కారణంగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. - మిగతా 2 లో

# మీరు జెన్ జీ కాదు

- సీజేపీ నేతలతో ఢిల్లీ హైకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు
- జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపుపై పిటిషన్
- పిటిషనర్లు జెన్ జీ కాదంటూ న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు
- హైకోర్టు సూచనతో పిటిషన్ వాపస్ తీసుకున్న సీజేపీ నేతలు




**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 21 :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా తమ జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ ఢిల్లీ హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం వెనక్కి తీసుకున్నారు. ప్రత్యామ్నాయ న్యాయపరమైన మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ధర్మాసనం ప్రశ్నించడంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు.జంతర్ మంతర్ వద్ద నిరసన తెలిపిన కేసులో అరెస్టయిన సౌరవ్ దాస్ (27), - మిగతా 2 లో

## 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం



- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- దిల్లీలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో కేంద్ర హోంమంత్రి మాట్లాడారు
- రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 21 :** 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు - మిగతా 2 లో

## డార్క్ వెబ్‌లో వేలమంది ఎస్బీఐ కస్టమర్ల కీలక డేటా

SBI

2 లో..

### అమెరికా-పాక్ దోస్తీ.. భారత్‌కు
# అగ్రరాజ్యం కీలక హామీ!

- భారత్‌తో బంధానికి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి రూబియో హామీ
- వాణిజ్య ఒప్పందానికి అమెరికా కట్టుబడి ఉందని స్పష్టీకరణ
- పాక్‌తో సంబంధాలు ఘర్షణల నివారణకు ఉపయోగపడతాయని వెల్లడి
- భారత్‌ను ఆందోళనపరిచే చర్యలను పాక్ నిరుత్సాహపరిచేలా చూస్తామన్న రూబియో
- భారత్‌తో సంబంధాలకు తమ ప్రాధాన్యం తగ్గదని స్పష్టీకరణ



**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 21 :** అమెరికా, పాకిస్థాన్ మధ్య సాన్నిహిత్యం పెరుగుతున్న వేళ భారత్‌కు అగ్రరాజ్యం భరోసా ఇచ్చింది. ఇతర దేశాలతో తమ సంబంధాల వల్ల భారత్‌తో బంధానికి ఎలాంటి నష్టం జరగదని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం, - మిగతా 2 లో



## ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎస్ఈసీ కీలక నిర్ణయం

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 21 :** ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు - మిగతా 2 లో

### ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల
# తొలి రోజే ఉద్రిక్తతలు



- తీవ్రస్థాయిలో గొడవలు
- ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల సందర్భంగా రాష్ట్రంలో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి
- నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ, వైఎస్సార్సీపీ నేతల మధ్య గొడవలు, తోపులాటలు జరిగాయి

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 21 :** రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మండల పరిషత్, జిల్లా పరిషత్ ఆఫీసుల్లో నామినేషన్లు స్వీకరిస్తున్నారు. అయితే నామినేషన్లు ప్రారంభమైన తొలి రోజే ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పలు - మిగతా 2 లో

### రెబల్స్ బరిలో ఉంటే
# సస్పెన్షన్ వేటు తప్పదు

- సీఎం చంద్రబాబు వార్నింగ్
- తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు
- స్థానిక ఎన్నికల్లో రెబల్స్ బరిలో ఉంటే పార్టీ నుంచి సస్పెన్షన్ వేటు తప్పదని సీఎం హెచ్చరించారు
- సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 21 :** పట్టణ స్థానిక సంస్థల నామినేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును వైఎస్సార్సీపీ వక్రీకరిస్తోందని చంద్రబాబు విమర్శించారు. రాజకీయం కోసం తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. జగన్ లాంటి క్రిమినల్ లిటిగెంట్ల వల్ల అభివృద్ధి, సంక్షేమానికి ఆటంకాలు ఎదురవుతున్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తాము అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంటే, జగన్ మాత్రం ఏ ప్రాంతంలో రౌడీలను దించాలనే విధ్వంసరచన చేస్తున్నారన్నారు. స్థానిక పోరుకు ప్రచారాన్ని ఉద్ధృతం చేయాలన్న చంద్రబాబు, రెబల్స్‌గా నిలిచిన వాళ్లపై సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు.స్థానిక ఎన్నికల్లో కూటమి విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై చంద్రబాబు పార్టీ ముఖ్యనేతలతో దశల వారీగా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జనసేన, బీజేపీ నేతలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా జరిగేలా చూడాలని, మిత్రపక్షాల అధికారిక అభ్యర్థులు పోటీ చేస్తున్న చోట్ల కూడా రెబల్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కూటమి పార్టీల మధ్య సమన్వయం లోపించకుండా ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.టికెట్లు ఆశించి దక్కించుకోలేకపోయిన - మిగతా 2 లో

# సంపాదకీయం

## శాసనాధార పేరు ప్రయాణమే నా వ్యాసోద్దేశం!



అక్టోబరు 10న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన '15 శతాబ్దాల విజయవాడ ప్రయాణం!' అనే నా వ్యాసంపై చెరుకూరి జ్యోతి రాసిన వ్యాసం '1950ల్లోనే బెజవాడకు గ్రహణం' అనే శీర్షికతో అక్టోబర్ 14న ప్రచురితమైంది. వాస్తవంగా చారిత్రక ఆధారాలతో రాసిన నా వ్యాసంలోని ఏ అంశంతో ఆమె విభేదిస్తున్నారో అర్థం కాలేదు. కానీ, బ్రిటిష్‌వారు బెజవాడగా రికార్డుల్లోకి ఎక్కించిన ఈ నగరం పేరును, 1950లలో విజయవాడగా అధికారికంగా మార్చారు. 'తిరిగి బెజవాడగా మార్చితే మంచిది.., రాజమండ్రిని రాజమహేంద్రవరం అని మార్చినట్లు' అనేది ఆమె భావనగా అర్థం చేసుకున్నాను. 1950లలో జరిగిన ఈ అధికారిక పేరు మార్పును ఎందుకు ప్రస్తావించలేదని నన్ను ప్రశ్నించారు. నా వ్యాసోద్దేశానికి సంబంధం లేని ఇలాంటి మరో రెండు ప్రశ్నలను కూడా ఆమె వేశారు. అధికారిక పేరు మార్పుల విషయాలను చర్చించడం, బెజవాడ అనే పేరు సాంస్కృతికంగా ఎలా విస్తరించిందన్నది చెప్పడం నా వ్యాసంలోని విషయం కాదు. విజయవాడ పేరు బ్రిటిష్ రికార్డుల్లో బెజవాడగానే నమోదైందన్నది వాస్తవం. అలాగే జ్యోతి పేర్కొన్నట్లు దుర్గమ్మ గ్రామదేవత అనే చరిత్రకారుల నిశ్చితాభిప్రాయాన్ని నేనూ నమ్ముతున్నాను. ఆ మాటకొస్తే, విజయవాడ పేరు కూడా ఈ గ్రామదేవత పేరు నుంచే ఉద్భవించిందన్నది ఒక జానపద కథనం. శాతవాహనుల కంటే ముందే ఈ ప్రాంతంపై కళింగ రాజుల ప్రభావం ఉండటం వల్ల విజయవాటిక పేరు భాషాపరంగా బిజయవాటికగా పరిణామం చెంది ఉండవచ్చన్నది ఒక అంచనా. మల్లేశ్వర పేరును ప్రస్తావించడాన్ని కూడా ఆమె తప్పుబట్టారు. ఒక శాసన పాఠంలో భాగంగా వచ్చింది తప్ప అందులో ప్రత్యేక ఉద్దేశం ఏముంటుంది!వేల ఏళ్ల చరిత్ర ఉన్నా, ఏ నగరమూ ప్రతి దశలోనూ విస్తారమైన జనాభాతో కళకళలాడిందని చెప్పలేం. తెలుగు నేలపై మచిలీపట్నం, మోటుపల్లి, ఘంటసాల వంటివి తొలి రేవు కేంద్రాలుగా నిలిచాయి. అందువల్లే బందరు అనేక శతాబ్దాలుగా పెద్ద పట్టణంగా కొనసాగి, 20వ శతాబ్దం తొలినాళ్లలో విశాఖ, విజయవాడతో సమస్థాయిలో ఉంది. తరువాత కాలంలో విజయవాడ తెలుగునాట అతిపెద్ద రాజకీయ కేంద్రంగా ఎదిగింది. కొన్ని దశల్లో ఈ నగరం ఇతర పట్టణాల కంటే తక్కువ జనాభా కలిగినదిగా ఉండి ఉండవచ్చు. బెజవాడ పేరు ఇంటిపేర్లుగా సాంస్కృతికంగా విస్తరించడం నిజమే. కానీ నా వ్యాసం ఉద్దేశం అది కాదు. విజయవాట, విజయవాటిక, బిజవాడ, బెజవాడ.. ఇలా మారి స్థిరపడి శాసనాలకు ఎక్కిన ప్రతి పేరునూ (నా దృష్టికి వచ్చిన) నేను ప్రస్తావించాను.ఇక, రాజమండ్రిని రాజమహేంద్రవరంగా మార్చినట్లే, విజయవాడను బెజవాడగా మార్చాలనేది ఆమె అభిప్రాయం. ఒక ప్రాంతానికి వేర్వేరు కాలాల్లో వేర్వేరు పేర్లు ఉండవచ్చు. కొన్ని పేర్లు శాసనాల్లో కనిపించవచ్చు. మరికొన్ని ప్రజల నిత్యవాడుకలో ప్రాచుర్యం పొందవచ్చు. విజయవాడ, బెజవాడ పేర్ల విషయంలోనూ ఈ భేదాన్ని గుర్తించాలి. రెండు పేర్లకూ చారిత్రక నేపథ్యం ఉంది. విజయవాట, విజయవాడ రూపాలు ఉనికిలో ఉంటూనే బెజవాడ అనే పేరు వెయ్యేళ్లుగా జనసామాన్యంలో ఉంది. బ్రిటిష్‌వారు దానిని రికార్డులలో చేర్చారు. 1950లలో బ్రిటిష్ రికార్డులలోని బెజవాడ పేరును బెజవాడ కంటే ముందు రూపమైన విజయవాడ (విజయవాట)గా మార్చారు. ఈ ఏడు దశాబ్దాలలో ఆ పేరు అధికారికంగా కూడా స్థిరపడింది. రాజమండ్రి సూత్రం ఇక్కడ ఇప్పటికే అమలు జరిగింది కదా! కారణాంతరాల వల్ల మారిన పేరు కంటే... విశిష్టార్థం ఉన్న, అంతకు మించిన చరిత్ర ఉన్న 'విజయ'వంతమైన పేరుకే ఎప్పుడూ ప్రజామోదం ఎక్కువ.నేటికీ చాలామంది విజయవాడను బెజవాడ అంటుంటారు. ఆ పేరుతో ఇంటిపేర్లు కూడా ఉన్నాయి. స్థానిక సంస్కృతి, ప్రజల జ్ఞాపకాలు, చారిత్రక వాడుకలో బెజవాడకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ అంశాల వల్ల బెజవాడ పేరును గౌరవించాలంటే విజయవాడ పేరును తిరస్కరించాల్సిన అవసరం లేదు. అలాగే, విజయవాడ పేరును సమర్థించాలంటే బెజవాడ చరిత్రను విస్మరించాల్సిన అవసరమూ లేదు.

## ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

**మొదటిపేజీ తరువాయి -** వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం, ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు జరగడం రాజ్యాంగ మౌలిక సూత్రమని స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో, వైసీపీ చేసిన ఫిర్యాదులను, సమర్పించిన ఆధారాలను కేసుల వారీగా పరిశీలించి అక్టోబర్ 22వ తేదీలోగా నిర్ణయం తీసుకోవాలని ఎస్ఈసీని సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటివరకు అభ్యర్థుల తుది జాబితాను ప్రచురించవద్దని స్పష్టం చేసింది. అక్టోబర్ 25న తుది జాబితాను విడుదల చేయాలని సూచించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని ఎస్ఈసీ తన ప్రకటనలో తెలియజేసింది.

## అమెరికా-పాక్ దోస్తీ.. భారత్‌కు అగ్రరాజ్యం కీలక హామీ!

**మొదటిపేజీ తరువాయి -** పరస్పర సహకారానికి తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు.పాకిస్థాన్‌తో సంబంధాలు అవసరమేనని రూబియో అన్నారు. ఆ దేశంతో తమకున్న సంబంధాలను సానుకూలంగా ఉపయోగించుకోవచ్చని చెప్పారు. భారత్‌ను ఆందోళనకు గురిచేసే చర్యలను పాకిస్థాన్ నిరుత్సాహపరిచేలా తమ ప్రభావాన్ని ఉపయోగిస్తామని తెలిపారు. తద్వారా ప్రాంతీయ ఘర్షణలు తలెత్తకుండా చూడవచ్చని అభిప్రాయపడ్డారు.భారత్‌తో వాణిజ్య ఒప్పందం కోసం చేస్తున్న ప్రయత్నాలు, ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న చర్చలు తమ నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితులను 1970ల నాటి అమెరికా విదేశాంగ విధానంతో పోల్చడం సరికాదని రూబియో అన్నారు. అప్పట్లో ప్రచ్ఛన్న యుద్ధం సహా అనేక పరిణామాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని చెప్పారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ హయాంలో పాకిస్థాన్ సైనిక పాలకులకు వాషింగ్టన్ మద్దతుగా నిలిచింది.రెండు రోజుల భారత పర్యటనలో ఉన్న రూబియో రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపైనా స్పందించారు. నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధానికి పరిష్కారం కనుగొనడం అంత సులువు కాదని అన్నారు. సమస్యను పరిష్కరించడం తేలికై ఉంటే ఇప్పటికే యుద్ధం ముగిసిపోయేదని వ్యాఖ్యానించారు.

## మీరు జెన్ జీ కాదు

**మొదటిపేజీ తరువాయి -** అశుతోష్ రంకా (32) జ్యుడీషియల్ కస్టడీని స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అక్టోబర్ 19న మరో రెండు రోజులు పొడిగించారు. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ వారు హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పిటిషనర్ల వయసు గురించి న్యాయవాది చెప్పగా, 'అయితే మీరు జెన్ జీ కాదు' అని అన్నారు. రివిజన్ పిటిషన్ వేసే అవకాశం ఉన్నప్పుడు, ఆర్టికల్ 226 కింద నేరుగా హైకోర్టుకు రావడంపై ఆయన ప్రశ్నించారు. "ఈ పిటిషన్‌ను ఉపసంహరించుకుని, మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ ఫలితం కోసం వేచి చూడటం మంచిది" అని ధర్మాసనం సూచించింది. హైకోర్టు సూచనను పరిగణనలోకి తీసుకున్న పిటిషనర్లు తమ పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో వారి పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది.

## మైసూరు దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి -** రెడ్డి ఆసక్తిగా వీక్షించారు. అందంగా అలంకరించిన ఏనుగుపై బంగారు అంబారీలో కొలువుదీరిన చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని దర్శించుకున్నారు. సంప్రదాయ వాయిద్యాల నడుమ, కన్నడ సంస్కృతిని ప్రతిబింబించే జానపద కళాకారులు, సంగీత బృందాలు, నృత్య బృందాలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో సాగిన ఈ ఊరేగింపు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.రంగురంగుల వస్త్రధారణలు, సంప్రదాయ నృత్యాలు, కళాకారుల ప్రదర్శనలు, అలంకరించిన ఏనుగులు ఈ వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చాయి. కర్ణాటకలో రాష్ట్ర పండుగగా జరుపుకునే నాడ హబ్బ ఉత్సవాలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, కళలు, చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ వేడుకల్లో కేరళకు చెందిన ప్రముఖులతో పాటు దేశ, విదేశాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని ఉత్సవాలను వీక్షించారు. వివిధ రాష్ట్రాల నాయకులు, ప్రముఖుల సమక్షంలో జరిగిన ఈ వేడుకలు జాతీయ స్థాయిలో ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# రెబల్స్ బరిలో ఉంటే సస్పెన్షన్ వేటు తప్పదు

**మొదటిపేజీ తరువాయి -** వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా రెబల్స్‌గా నామినేషన్లు వేసిన వారు ఉపసంహరించుకోకుంటే సస్పెన్షన్ తప్పదని హెచ్చరించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. 'చెప్పాం.. చేస్తున్నాం ' అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాలని నేతలకు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేసిన మంచిని వివరించడంతో పాటు వైఎస్సార్సీపీ అరాచకాలను ప్రజలకు తెలియజేయాలని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని అన్నారు.రాజకీయాల్లో జగన్ లాంటి క్రిమినల్ లిటిగెంట్లు ఉంటే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అడ్డంకులు ఏర్పడతాయని చంద్రబాబు విమర్శించారు. తానే విధ్వంసానికి దిగుతూ, తిరిగి కోర్టులను ఆశ్రయించడం జగన్ లాంటి వారికే చెల్లుతుందని



వ్యాఖ్యానించారు. కోర్టు తీర్పులను సైతం వైఎస్సార్సీపీ వక్రీకరిస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని, వికృత మనస్తత్వం కలిగిన వ్యక్తులతో రాజకీయం చేయాల్సి వస్తోందని విమర్శించారు. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని అన్నారు.స్థానిక ఎన్నికల్లో కూటమి నేతలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తుంటే వైఎస్సార్సీపీ అధినేత బెంగళూరులో కూర్చొని విధ్వంసాలకు కుట్రలు చేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు. ఏ మున్సిపాలిటీలో ఎవరిని బరిలోకి దించాలనే దానిపై కూటమి నేతలు చర్చిస్తుంటే, ఏ ప్రాంతానికి, ఏ రాష్ట్రం నుంచి గుండాలను తీసుకురావాలనే ఆలోచనలో జగన్ ఉన్నారని విమర్శించారు. విధ్వంసాలకు పాల్పడి, వాటిని అడ్డుకునే ప్రయత్నం జరిగితే కోర్టులను ఆశ్రయించి ఎన్నికలను నిలిపివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి రాజకీయాలకు ప్రజలు దూరంగా ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రచారానికి వారం రోజులే గడువు ఉండటంతో మిగిలిన సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని చంద్రబాబు నేతలకు సూచించారు. అన్ని మున్సిపాలిటీల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని, అభ్యర్థుల గెలుపు కోసం సమష్టిగా పనిచేయాలని అన్నారు.

# ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల తొలి రోజే ఉద్రిక్తతలు

**మొదటిపేజీ తరువాయి -** జిల్లాల్లో నామినేషన్ కేంద్రాల వద్ద గొడవలు, తోపులాటలు జరిగాయి.కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ నామినేషన్ల వేళ పలుచోట్ల ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎంపీ అవినాష్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి సహా వైఎస్సార్సీపీ శ్రేణులు గుంపుగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలోకి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అదే సమయంలో పోలీసు భద్రత మధ్య వైఎస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రానికి తీసుకెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు వారిపై రాళ్లు విసిరారు. వైఎస్సార్సీపీ శ్రేణులు వారిపై తిరిగి రాళ్లు విసరటంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. పోరుమామిళ్లలో వైఎస్సార్సీపీ నాయకుడు కల్లూరి రమణారెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధ, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గృహ నిర్బంధం చేశారు.ఖాజీపేటలో నామినేషన్ వేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీ నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఇంకా నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీపీ నాయకులు వస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకొని నామినేషన్ పత్రాలను చించివేశారు. వేంపల్లిలో వైఎస్సార్సీపీ నాయకుడు సతీష్ రెడ్డి సహా చక్రాయపేట, అట్లూరు, బి. కోడూరు, బద్వేలు, ప్రొద్దుటూరు తదితర మండలాల్లో పలువురు వైఎస్సార్సీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు.వేంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్సీప కార్యకర్తలు, నాయకుల కోసం తయారు చేస్తున్న భోజనాలను టీడీపీ శ్రేణులు ధ్వంసం చేశారు. వేంపల్లె వైఎస్సార్సీపీ మాజీ జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తన ఇంటి నుంచి పార్టీ కార్యాలయానికి వెళ్లడానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బ్రహ్మంగారిమఠంలో నామినేషన్ వేసేందుకు వైఎస్సార్సీప నాయకులు వస్తుండగా టీడీపీ నాయకులు అడ్డుకొని నామినేషన్ పత్రాలను చించివేశారు. పులివెందులలోని రుషి స్కూల్ వెనక శ్రీరాములు అనే వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని, లక్ష్మీ థియేటర్ సమీపంలో ఉన్న ఆయిల్ మిల్లును గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. నామినేషన్ కేంద్రాల వద్ద టీడీపీ, వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పరస్పరం దాడులకు దిగడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఒకరినొకరు రాళ్లు, కర్రలతో దాడులకు పాల్పడ్డారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల దాడిలో పలువురు టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారు. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్లలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. రొంపిచర్ల ఎంపీటీసీ ఎన్నికలకు నామినేషన్ వేసేందుకు నిబంధనలకు విరుద్ధంగా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 300 మందితో రావడంతో పోలీసులు అడ్డుకున్నారు. నామినేషన్ కార్యాలయం వద్దకు అంతమందికి అనుమతి లేదని, ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, వెళ్లిపోవాలని సూచించారు. అయితే తమ వాళ్లతో నామినేషన్లు వేయించాకే ఇక్కడి నుంచి వెళ్లతానని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో వైఎస్సార్సీపీ నేతల్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారు దాడికి దిగారు.వైఎస్సార్సీపీ శ్రేణులు రెచ్చిపోవడంతో పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో నరసరావుపేట గ్రామీణ సీఐకు స్వల్పగాయాలయ్యాయి. అలానే నరసరావుపేట కార్యాలయం వద్ద జడ్పీటీసీ వైఎస్సార్సీప అభ్యర్థి భర్తపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. పిడుగురాళ్ల జడ్పీటీసీ వైఎస్సార్సీప అభ్యర్థిగా నామపత్రాలు సమర్పించేందుకు భారతి, ఆమె భర్త లక్ష్మారెడ్డి నామినేషన్ కేంద్రానికి రాగా గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు.తిరుపతి జిల్లాలోని రైల్వే కోడూరులో ఎంపీటీసీ నామినేషన్ల వేళ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఉదయం నామినేషన్లు వేసేందుకు వచ్చిన తమని కూటమి నేతలు అడ్డుకున్నారంటూ వైఎస్సార్సీపీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు వైఎస్సార్సీప దిగి పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు ఇరువర్గాలను చెదరగొట్టారు. అయితే వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నామినేషన్ కేంద్రం వద్దకు చేరుకుని వైఎస్సార్సీపీ నేతలకు అడ్డంకులు సృష్టిస్తున్నారంటూ ఆరోపించారు. రైల్వే కోడూరు ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. శ్రీకాళహస్తిలో పరిషత్ నామినేషన్ల దాఖలు మొదటిరోజు ఉద్రిక్తత నెలకొంది. వైఎస్సార్సీపీ కార్యకర్త బైక్‌కు కొందరు వ్యక్తులు నిప్పంటించారు. బైక్‌పై వెళ్తుండగా రోడ్డుకు అడ్డంగా ఆపి తగలబెట్టారు.కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలంలో ఎంపీటీసీ నామినేషన్ల సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గాల మధ్య వివాదం తోపులాటకు దారితీసింది. పైడికొండ, సీతారాంపురం, తొండంగి, దానవాయిపేట నుంచి వైఎస్సార్సీపీ అభ్యర్థులు మాజీ మంత్రి దాడిశెట్టి రాజాతో కలిసి పెద్ద సంఖ్యలో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. 144 సెక్షన్ అమల్లో ఉందంటూ పోలీసులు అడ్డుకోవడంతో వైఎస్సార్సీపీ శ్రేణులు వాగ్వాదానికి దిగాయి. ఈ క్రమంలో వైఎస్సార్సీపీ, టీడీపీ వర్గాల మధ్య వాగ్వాదం, తోపులాట జరగడంతో ఉద్రిక్తత నెలకొంది. కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ఉద్రిక్తత చోటు చేసుకుంది. కర్నూలు మండలంలోని ఉల్చాల ఎంపీపీ స్థానానికి నామినేషన్ వేసేందుకు వచ్చిన టీడీపీ, కమ్యూనిస్టు పార్టీల నాయకుల మధ్య గొడవ జరిగింది. కమ్యూనిస్టు పార్టీ నాయకులపై టీడీపీ నాయకులు దాడికి పాల్పడ్డారని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ అన్నారు.మార్కాపురం జిల్లాలోని బేస్తవారిపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. వైఎస్సార్సీపీ ఎంపీపీ అభ్యర్థి గంగయ్య హైకోర్టు రిట్ పిటిషన్ పత్రాలను టీడీపీ నాయకులు చించేశారు. దీంతో ఆ ప్రాంతంలో వైఎస్సార్సీపీ, టీడీపీ నేతల మధ్య ఘర్షణ నెలకొంది. నామినేషన్ పత్రాలు అనుకొని టీడీపీ నాయకులు హైకోర్టు రిట్ పిటిషన్ పత్రాలు చించేశారని ఆరోపిస్తున్నారు.ఓటర్ లిస్టులో తన పేరు లేకపోవడంతో వైఎస్సార్సీపీ ఎంపీపీ అభ్యర్థి గంగయ్య హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గంగయ్యకు ఓటు హక్కు కల్పించాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. అందుకు సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించేందుకు వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

# 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి -** అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది. 2026 సంవత్సరంలో మిగిలిన భాగం, 2027, 2028, 2029 ఈ మూడున్నరేళ్లలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఒక ఉమ్మడి పోరాటం చేసి, 2029 డిసెంబర్ 31 నాటికి దేశానికి డ్రగ్స్ సమస్య నుంచి విముక్తి కలిగిస్తాం. ఇది మనకు అత్యంత ముఖ్యమైన లక్ష్యం. మూడు హాట్‌స్పాట్‌లను ఎదుర్కోవడం కంటే కూడా ఇది ఎంతో ముఖ్యమైంది. ఎందుకంటే డ్రగ్స్ సమస్య మన భావి తరాలను డొల్లగా మారుస్తుంది. ఆర్థిక వ్యవస్థపై అనవసరమైన భారాన్ని మోపుతుంది. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం కూడా ఈ డ్రగ్స్ దందా నుంచే జరుగుతుంది.మాదకద్రవ్యాల సమస్య కేవలం వ్యక్తులకు సంబంధించినది మాత్రమే కాదని, అది దేశ భవిష్యత్తుపైనా ప్రభావం చూపుతుందని అమిత్ షా అన్నారు. అందువల్ల మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం జాతీయ భద్రతకు కూడా కీలకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'డ్రగ్స్‌పై పోరాటం' అనే థీమ్‌తో చేపట్టిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీని అమిత్ షా జెండా ఊపి ప్రారంభించారు. తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సుమారు 90 మంది పోలీసులతో కూడిన రైడర్లు ఇందులో పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనను పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం. ఈ ర్యాలీలో పాల్గొనే రైడర్లు అక్టోబర్ 31న గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో నిర్వహించే ఏక్తా పరేడ్‌లో పాల్గొంటారని అధికారిక ప్రకటన తెలిపింది. జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, దిల్లీ ప్రాంతాలతో పాటు పలు కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఇతర కేంద్ర పోలీసు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగమయ్యారు.అలాగే దేశంలో దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజాన్ని 2026 మార్చి 31 నాటికి నిర్మూలించామని అమిత్ షా పేర్కొన్నారు. ఈ పోరాటంలో ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వ్ పోలీసు దళం (సీఆర్‌పీఎఫ్), దాని కోబ్రా బెటాలియన్ కీలక పాత్ర పోషించాయని ప్రశంసించారు. భద్రతా బలగాల త్యాగాలు, అంకితభావం వల్లే ఈ లక్ష్యాన్ని సాధించగలిగామని అన్నారు. 1981 నుంచి 2026 మార్చి మధ్య నక్సలిజానికి సంబంధించిన హింసాకాండలో 3,600 మందికి పైగా భద్రతా సిబ్బంది, సుమారు 13,700 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అమిత్ షా తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన సిబ్బందికి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. ఐదు దశాబ్దాలుగా కొనసాగిన నక్సలిజం సమస్యను అధిగమించి దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి భద్రతా సిబ్బంది చేసిన త్యాగాలు పునాది వేశాయని అమిత్ షా అన్నారు. అమరుల కుటుంబాల త్యాగాలను యావత్ దేశం గుర్తిస్తుందని, వారికి ప్రగాఢ కృతజ్ఞతలు తెలుపుతోందని పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులకు ఎక్స్ మాధ్యమంలో ప్రధాని నరేంద్ర మోదీ నివాళులర్పించారు. శాంతి భద్రతలను కాపాడటం, నేరాలను అరికట్టడం, అత్యవసర పరిస్థితుల్లో స్పందించడం వంటి విషయాల్లో పోలీసుల కృషి వెలకట్టలేనిదని ప్రధాని కొనియాడారు. సవాళ్లతో కూడిన పరిస్థితుల్లో అత్యంత నిబద్ధతతో పనిచేస్తున్న పోలీసులకు కృతజ్ఞతలు చెప్పేందుకు పోలీసుల సంస్మరణ దినోత్సవం ఒక మంచి సందర్భం అని పేర్కొన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 21న జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1959 అక్టోబర్ 21న లద్దాఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో భారీగా ఆయుధాలు ధరించిన చైనా సైనికులు జరిపిన దాడిలో 10 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

## తెలంగాణకు బీసీ సీఎం.. కానీ ఇప్పుడే కాదు



**మొదటిపేజీ తరువాయి -** రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు. వచ్చే టర్మ్‌లో మళ్లీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా తమకు ఎలాంటి తొందర లేదని, భవిష్యత్తులో బీసీ నేతకు అవకాశం వస్తుందని పేర్కొన్నారు.బీసీ సీఎం నినాదం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచన అని మహేశ్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ బీసీని ముఖ్యమంత్రిని చేయగలదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. కొండా సురేఖ విషయంలో ఆమె కుమార్తె సుస్మిత తొందరపడి వ్యవహరించారని ఆయన అభిప్రాయపడ్డారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలంగా ఉందని, రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు లేదని అన్నారు.

## డార్క్ వెబ్‌లో వేలమంది ఎస్బీఐల కస్టమర్ల కీలక డేటా

**మొదటిపేజీ తరువాయి -** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)లో భారీ సైబర్ భద్రతా వైఫల్యం చోటుచేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాదాపు 3,900 మంది కస్టమర్లకు సంబంధించిన అత్యంత కీలకమైన వ్యక్తిగత సమాచారం డార్క్ వెబ్‌లో ప్రత్యక్షమైనట్లు బ్యాంకు గుర్తించింది. ఈ మేరకు బుధవారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌కు ఎస్బీఐ అధికారికంగా సమాచారం అందించింది. ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తు ప్రారంభించినట్లు వెల్లడించింది.ఈ నెల 16న తమకు థ్రెట్ ఇంటెలిజెన్స్ సర్వీస్ ప్రొవైడర్, డిఫెన్స్ సైబర్ ఏజెన్సీ, అలాగే ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ నుంచి హెచ్చరికలు అందినట్లు ఎస్బీఐ తెలిపింది. డార్క్ వెబ్‌లో లభ్యమైన సుమారు 3.75 లక్షల రికార్డులను ప్రాథమికంగా విశ్లేషించగా, వాటిలో 3,897 రికార్డులు తమ కస్టమర్లకు చెందినవిగా గుర్తించినట్లు పేర్కొంది.బహిర్గతమైన ఈ సమాచారంలో కస్టమర్ల పూర్తి పేర్లు, బ్యాంకులో రిజిస్టర్ అయిన మొబైల్ నంబర్లు, పుట్టిన తేదీ, లింగం, ఈమెయిల్ ఐడీలు, నివాస చిరునామాలు ఉన్నాయి. వీటితో పాటు బ్యాంకు బ్రాంచ్ వివరాలు, కస్టమర్ ఇన్ఫర్మేషన్ ఫైల్ (సీఐఎఫ్) ఐడెంటిఫైయర్లు, లోన్, లీడ్ రికార్డులకు సంబంధించిన మెటాడేటా వంటి అత్యంత సున్నితమైన వివరాలు కూడా ఉన్నట్లు బ్యాంకు తన ఫైలింగ్‌లో వివరించింది.ఈ సమాచారం అందిన వెంటనే ఎస్బీఐ తమ సైబర్ ఇన్సిడెంట్ రెస్పాన్స్ అండ్ కంటైన్‌మెంట్ ప్రోటోకాల్స్‌ను యాక్టివేట్ చేసింది. ఈ డేటా లీక్ వాస్తవికత, దాని మూలం, మరియు నష్టం యొక్క పూర్తి స్థాయిని అంచనా వేయడానికి ఎంప్యానెల్డ్ స్వతంత్ర సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపింది.ఈ ఘటన వల్ల బ్యాంకు ప్రధాన కార్యకలాపాలపై, ఆర్థిక పనితీరుపై లేదా వ్యాపార కొనసాగింపుపై ఎలాంటి తీవ్ర ప్రభావం ఉండబోదని ఎస్బీఐ స్పష్టం చేసింది. రోజువారీ కార్యకలాపాలు యథాతథంగా కొనసాగుతున్నాయని భరోసా ఇచ్చింది. అదే సమయంలో కస్టమర్లందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు కీలక సూచనలు చేసింది.

# ఆ 5 గంటలు విద్యుత్ వినియోగం తగ్గించండి!

**మొదటిపేజీ తరువాయి -**

ఉష్ణోగ్రతలు, ఉక్కపోతను తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు విపరీతంగా వాడుతున్నారు. అయితే ఒకపక్క వ్యవసాయానికి, మరోపక్క తపరిశ్రమలు, గృహ అవసరాలను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా చేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వినియోగదారులు విద్యుత్‌ను ఎలా పొదుపుగా వినియోగించాలో ఆయన వివరించారు. అలాగే నిరంతర విద్యుత్ సరఫరా కోసం టీజీఎస్పీడీసీఎల్ సంస్థ ఏవిధంగా ముందుకెళ్తోందో తదితర అంశాలపై 'ఈనాడు–ఈటీవీ భారత్' నిర్వహించిన ముఖాముఖిలో ఆ సంస్థ సీఎండీ జితేశ్ వీ పాటిల్ చెప్పుకొచ్చారు.ప్రస్తుతం కొద్ది రోజుల్లో వరి పంటలు కోతకొస్తాయి. వీటిని కాపాడుకునేందుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. కానీ రాబోయే సీజన్‌లో దీనిపై అప్రమత్తం కావాల్సి ఉంది. అందుకే డివిజన్, సెక్షన్, సబ్‌స్టేషన్ స్థాయిలో రైతులకు అవగాహన కల్పించేందుకు సిద్ధమయ్యాం. ఆరు తడి పంటలు సాగు చేస్తే మనతో పాటు పశువులకు కూడా మేతకు ఇబ్బంది ఉండదని దీని ద్వారా చెప్పాలనుకుంటున్నాం.ఇటీవలే నెక్లెస్‌రోడ్డులో పవర్ ఎగ్జిబిషన్ నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. దీంతో మరో అడుగు ముందుకేయాలని భావిస్తున్నాం. విద్యుత్ మనకు ఏ వనరుల నుంచి వస్తుంది ఇంటి వరకు ఎలా చేరుతుంది అని ప్రజలకు తెలియజేయాలని నిర్ణయించాం. సాధారణంగా ఇళ్లల్లో లైట్లు, ఫ్యాన్లు, టీవీలు ఉంటాయి. కొందరు ఆర్థిక స్తోమత మెరుగవుతున్న కొద్దీ ఫ్రిడ్జ్, ఏసీ, వాషింగ్‌మెషీన్లు వాడుతుంటారు. దీంతో లోడ్ పెరుగుతుంది. కానీ ఇంటికి కరెంట్ సప్లై చేసే వైర్ కెపాసిటీ మాత్రం అంతే ఉంటుంది. దీంతో ఎంసీబీలో ట్రిప్ అవుతుంది. ఇది తెలుసుకోవాలి.అలాగే సాయంత్రం పీక్ అవర్స్‌లో కరెంట్ వినియోగంపై కూడా ప్రజలకు అవగాహన కల్పించే అవసరం ఉంది. గ్రిడ్ ఫ్రీక్వెన్సీ కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంటుంది. అందుకే సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల దాకా సాధ్యమైనంత వరకు కరెంట్‌పై ఎక్కువ లోడ్ పడే పనులు చేయరాదు. వీటిని పగటి పూట అది కూడా సాయంత్రం లోపే చేసుకోవాలి. దీని ద్వారా విద్యుత్ ఆదా కావడంతో పాటు బిల్లు కూడా తక్కువొస్తుంది. అలాగే గ్రిడ్ ఫ్రీక్వెన్సీ బాగుంటుంది.ప్రస్తుతం ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ కావడానికి ప్రధాన కారణం విద్యుత్ సరఫరాలో అంతరాయం కాదు. భూగర్భ జలాలు పడిపోవడంతో మోటార్లు దెబ్బతిని అది ట్రాన్స్‌ఫార్మర్లపై ప్రభావం పడుతోంది. ముఖ్యంగా వ్యవసాయ బోర్ల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతుంటాయి. వీటిని పరిష్కరించేందుకు 24 గంటల్లో వాటిని గుర్తించి, మరోదాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. రైతులతో పాటు అందరూ ఎల్‌నినో పరిస్థితులను అర్థం చేసుకొని ముందుకెళ్లాలని కోరుతున్నాం.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
తెలుగు దిన పత్రిక
గురువారం 22 - 10 - 2026

## వలిగొండలో కుటుంబ సమేతంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దసరా వేడుకలు

**సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ.. గ్రామస్థులకు విజయదశమి శుభాకాంక్షలు**





వలిగొండ, **అక్టోబరు 21 (తొలివార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన స్వగ్రామమైన వలిగొండలో బుధవారం కుటుంబ సమేతంగా దసరా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా జమ్మి పూజ నిర్వహించి, విజయదశమి పండుగ విశిష్టతను చాటిచెప్పారు. విజయదశమి పర్వదినం సందర్భంగా నిర్వహించే జమ్మి పూజకు మన సంప్రదాయంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జమ్మి ఆకులను బంగారంగా భావించి పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ప్రేమాభిమానాలు, స్నేహసంబంధాలు, ఐకమత్యం మరింత బలపడతాయని తెలిపారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, తరతరాలుగా వస్తున్న ఆచారాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు, గ్రామస్థులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను ప్రజలంతా సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. స్వగ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామస్థులతో ఆత్మీయంగా గడపడం స్థానికుల్లో ఆనందాన్ని నింపింది. విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులు తీసుకున్న

**బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తోలెం కళ్యాణి**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** బూర్గంపాడు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తోలేం కళ్యాణి పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్,పాయం, వెంకటేశ్వర్లు,ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా తొలుత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ,నూతన చైర్మన్ తోలెం కళ్యాణి,ని శాలువాల,తో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన చైర్మన్ తోలెం కళ్యాణి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తోలెం కళ్యాణి,కి అభినందనలు తెలియజేస్తూ,రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి,చేయాలని,ఆకాంక్షించారు. రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ,వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మద్దెల సమ్మయ్య పొట్లపల్లి సర్పంచ్, తోలెం మల్లేష్, తాల్ల గుట్టయ్య, పడిగ నాగయ్య మాజీ ఎంపీపీ, తోలెం క్రిష్ణ, షేక్ మధార్, పడిగ వీరబాబు, కొమరం శ్రీను, తోలెం అర్జున్, బడే వెంకటేశ్వర్లు, తోలెం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన

**బిఆర్ఎస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్య హాస్పిటల్‌లో లయన్ వైరా కంటి ఆసుపత్రి సౌజన్యంతో, లయన్స్ క్లబ్ అశ్వారావుపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్, పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు,సందర్శించారు.ఈ సందర్భంగా శిబిరంలో వైద్య సేవలు పొందేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించి, వారికి పండ్లు అందజేశారు.సేవాభావంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ అశ్వారావుపేట సభ్యులను, లయన్ వైరా కంటి ఆసుపత్రి వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మెచ్చా నాగేశ్వరరావు,మాట్లాడుతూ,పేద, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప,విషయమని,పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు.వారి వెంట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి యుఎస్ ప్రకాశ్ రావు సంక ప్రసాద్ లింగంకుంట కృష్ణ కలపాల బాబురావు వేముల ప్రసాద్,అబ్దుల్ రెహ్మాన్ తదితరులు ఉన్నారు.

## ఓఎస్‌డీ ఆవుల సత్యనారాయణ,ని మర్యాదపూర్వకంగా కలిసిన

**ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ముఖ్య అనుచరుడు, ఓఎస్‌డీ ఆవుల సత్యనారాయణ సతీమణి హేమలత ని భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వెంకటాపురం మండలం, సురవీడు, గ్రామంలోని సత్యనారాయణ నివాసానికి దసరా పండుగ రోజున వెళ్లి, ఆయన కుటుంబ సభ్యులకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్యనారాయణ, దంపతులను శాలువాతో సత్కరించి, శ్రీ సీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.

## క్రీడల్లో బాగా రాణించాలని యువతకు, వాలీబాల్ క్రికెట్ కిట్లు అందజేసిన

**ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి కృష్ణార్జునరావు**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** అశ్వాపురం మండలానికి చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి కృష్ణార్జున్ రావు, మంగళవారం నాడు దసరా పండగ సందర్భంగా, యువతను,ప్రోత్సహించేందుకు క్రీడాకారులకు, వాలీబాల్, క్రికెట్ కిట్లు, యువత,కి, అందజేశారు.చదువుతో,పాటు, క్రీడల్లోనూ,యువకులు బాగా రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని,అశ్వాపురం మండలానికి మంచి పేరు తీసుకురావాలని వేములపల్లి కృష్ణార్జునరావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు,యువత చదువుపై శ్రద్ధ చూపడంతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ,పట్టుదల, కలిగి ఉండాలని ఆరోగ్యపరంగా ఉండే విధంగా ఆటలు,అలవర్చుతాయని పేర్కొన్నారు.యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని అన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని, మండల ప్రజలకు క్రీడాకారులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపి వాలీబాల్, క్రికెట్ కిట్లు, అందజేశారు. యువతలో క్రీడల పట్ల మరింత ఆసక్తిని పెంచుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గద్దల రామకృష్ణ, కొండే శ్రీనివాసరావు, బొజ్జంకి రవి, క్రీడాకారులు, యువత, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చలసాని శ్రీనివాస రావు**

**కల్లూరు - సోమారం బీటీ రోడ్డుకు రూ.2.20 కోట్లు మంజూరు చేయడంపై హర్షం**

**కల్లూరులో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం**



**సూర్యాపేట (నేరేడుచర్ల) అక్టోబరు 21 (తొలివార్త):** హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతూ, నిరంతరం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం శ్రమిస్తున్న నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజమైన ప్రజా నాయకుడని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చలసాని శ్రీనివాస రావు కొనియాడారు. నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామం నుండి సోమారం వరకు 2 కిలోమీటర్ల బీటీ (డీ) రోడ్డు నిర్మాణానికి రూ.2.20 కోట్ల భారీ నిధులను మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా.. బుధవారం కల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడిగె వెంకటేశ్వర్లు గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చలసాని శ్రీనివాస రావు మాట్లాడుతూ... కల్లూరు గ్రామం నుండి సోమారం వరకు ఉన్న రహదారి అధ్వానంగా మారి, ఎన్నో ఏళ్లుగా స్థానిక ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించారు. ఏకంగా రూ.2.20 కోట్ల భారీ నిధులను మంజూరు చేసి, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చారని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల జాతర కొనసాగుతోంది. ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అంతర్గత రహదారులు, బీటీ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నారు. కల్లూరు గ్రామాభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినందుకు గ్రామ ప్రజల తరపున, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల తరపున మంత్రి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుడిగె వెంకటేశ్వర్లు గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పెల్లి మహేష్, వార్డ్ మెంబర్ లు, కొడాలి పట్టయ్య, చలసాని మాధవరావు, కొడాలి భాస్కర్ రావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మేకపోతుల నాగరాజు, పిచ్చయ్య, బుడిగె రోశయ్య, సోమయ్య, హుస్సేన్ హరికృష్ణ, సిరికొండ జానకి రాములు, ప్రేమ్ కుమార్, ఉప్పెల్లి రాములు, వెంకటేశ్వర్లు, పెద్ద వెంకటయ్య, గుడుగుంట్ల వెంకటయ్య, శేఖర్, పుల్లెముల చంద్రయ్య, వీరస్వామి, గజగంటి ప్రవీణ్, అక్కయ్య బాబు, సుదర్శన్, అనంతు వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఘనంగా దుర్గా శరన్నవరాత్రుల ముగింపు వేడుకలు

**శ్రీ రాజరాజేశ్వర్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**





**చౌటుప్పల్,అక్టోబరు 21 (తొలివార్త):** చౌటుప్పల్ పట్టణంలోని భవానీ నగర్ లో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో దుర్గా శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం అమ్మవారు రాజరాజేశ్వరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు. అనంతరం ఒడిబియ్యం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తదనంతరం అమ్మవారి చీరల వేలంపాట కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను వేద పండితులు,ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది సుధాకర్ శర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు వర్కాల రవి గౌడ్,ఆవుల యేసు యాదవ్ పుణ్యవతి దంపతులు,దాడి యశ్వంత్ రెడ్డి,గగులోతు అరుణా శంకర్ నాయక్,మాజీ ధర్మకర్త ఉప్పల కృష్ణ-కుసుమ దంపతులు,బొబ్బిళ్ళ శ్రీరాములు,మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,సుర్వి నర్సింహా గౌడ్,బుడిగె బాలకృష్ణ గౌడ్,ఉప్పల దీపిక-కేదార్ నాథ్ దంపతులు,దాడి పద్మ, మామిడి రాములు-వెంకటమ్మ దంపతులు,డాకోజు శ్రీనివాస్-సంతోష, గడ్డిపాటి విజయలక్ష్మి, తేలుకుంట్ల వసంత,ఎర్రగోని భాస్కర్,అన్నమోని నవనీత,బొబ్బిళ్ళ సామ్రాట్, గంజి నాగరాజు, కాసోజు మధు,సోను నాయక్,రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిది ఘన నివాళులు అర్పించిన

**జనసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ గడల శ్రీనివాస్**



**కొత్తగూడెం, అక్టోబర్ 21(తొలి వార్త)** దేశ ప్రజల ప్రాణాలను కాపాడుతూ, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన వీర పోలీసు అమరవీరులకు జనసేన పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరంగల్ -నల్గొండ - ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ గడల శ్రీనివాసరావు ఘన నివాళు లర్పించారు. పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గడల, మాట్లాడుతూ.. ప్రజల భద్రతే లక్ష్యంగా, విధి నిర్వహణలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అమరులైన పోలీసుల సేవలు, త్యాగాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు. పోలీసు అధికారి విధులకు వెళ్లినప్పుడు తిరిగి వస్తారని,ఎదురుచూసే తల్లిదండ్రులు, అదేవిధంగా క్షేమంగా ఇంటికి చేరుకుంటాడని ఆశించే భార్య, నాన్న రాక కోసం ఎదురుచూసే పిల్లలు ఉంటారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయినప్పుడు ఆ కుటుంబాల్లో తీరని విషాదం, చెరిగిపోని జ్ఞాపకాలు, జీవితాంతం వెంటాడే వేదన మిగులుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుటుంబాల ప్రేమానురాగాలను పక్కనపెట్టి, ప్రజల భద్రతను కర్తవ్యంగా భావించి దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేనిదన్నారు. వారి సేవలు ఒక్క రోజుకే పరిమితం కావని, దేశం ఉన్నంతకాలం వారి ధైర్యసాహసాలు, సేవా స్ఫూర్తి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన ప్రతి వీర పోలీసు అమరవీరుడికి హృదయపూర్వక అశ్రునివాళులు,అర్పిస్తున్నామని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి,తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలకు యావత్ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, వారు భౌతికంగా మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో,చిరస్థానాన్ని, సంపాదించుకున్నారని, ఎమ్మెల్సీ అభ్యర్థి రాష్ట్ర మాజీ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. వీర పోలీసు అమరవీరుల త్యాగం మరువలేనిదని, వారి ధైర్యసాహసాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.

## బూర్గంపాడు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా తోలెం కళ్యాణి నియామకం

**హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ,చేయడం జరిగింది. ఆదివారం నాడు అధికారికంగా వెల్లడించారు. బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్,గా,పినపాక మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన,తోలెం,కళ్యాణి, నియమకం,ఆమె, పొట్లపల్లి గ్రామపంచాయతీలో సర్పంచుగా,~ గెలుపొంది పది సంవత్సరాలు ప్రజలకు సేవలు అందించారు.కాంగ్రెస్ పార్టీలో, సీనియర్ నాయకురాలుగా కొనసాగుతూ, పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తూ మండలంలో కార్యకర్తలకు అందుబాటులో ఉండి,తనదైన శైలిలో,సేవలందించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కళ్యాణి పార్టీలో పని చేసిన సేవలు గుర్తించిన,పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సూచనలతో, కాంగ్రెస్ పార్టీ,అధిష్టానం,ఆదేశాలతో,బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కి, నూతన కమిటీ చైర్మన్,గా తోలెం కళ్యాణి, మరియు వైస్ చైర్మన్ గా అశ్వాపురం మండల పరిధిలో నీ, గొందిగూడెం గ్రామానికి చెందిన కాక రాములు, వారు ఇరువురు నియమితులయ్యారు. ఈ సందర్భంగా, పినపాక నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు,ఆమెకు చైర్మన్ పదవి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోలెం కళ్యాణి, నూతన పాలకవర్గానికి రెండేళ్ల పదవీకాలం ఉండనుంది. అలాగే మార్కెట్ యార్డులో తాగునీరు, పారిశు ద్ధ్యం, పంట ధాన్యం నిల్వ సదుపాయాలు, రైతులకు విశ్రాంతి వసతి వంటి సౌకర్యాలను మెరుగుపరిస్తే రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతుంది. ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, మార్కెట్‌కు సంబంధించిన సేవలు అర్హులైన రైతులకు అందేలా అవగాహన కల్పించడం పాలకవర్గం ముందున్న ప్రధాన బాధ్యత, రైతులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పించే విధంగా, కృషి చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తూ నూతన పాలకవర్గం, సమన్వయంతో ముందుకు వెళ్తూ,రైతులకు సేవలు అందించాలని నియోజకవర్గం లోని, రైతులు ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలిపిన

**భద్రాచలం డిఎస్పి అరుణ్ కుమార్, సీఐ సట్ల రాజు**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని, మంగళవారం నాడు, భద్రాచలం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్,మరియు సీఐ సట్ల.రాజు,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి, విజయదశమి, దసరా పండుగ శుభాకాంక్షలు,తెలియజేశారు.అనంతరం భద్రాచలం పట్టణంలో ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై కొద్దిసేపు పరస్పరం చర్చించుకున్నారు. ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడం, పండుగ వేళ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలపై ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రామ కాంత్, తిరుపతిరావు, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ శివకామేశ్వరి గ్రూప్ ఆఫ్ డైరెక్టర్ దోసపాటి రాము, మరియు పట్టణ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు రిబ్బన్ కట్ చేసి గృహ ప్రారంభోత్సవం చేసిన

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు నాయకులు గాదె కేశవరెడ్డి**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** అశ్వాపురం మండలం మొండికుంట,గ్రామపంచాయతీ పరిధిలోని బీజి కొత్తూరు గ్రామంలో గొర్రె పార్వతి రామారావు,దంపతులు ఇందిరమ్మ ఇళ్లు, నిర్మించుకున్నారు. తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ పినపాక నియోజకవర్గం, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఆదేశాలతో అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నూతన గృహ ప్రవేశ ప్రారంభోత్సవం, కార్యక్రమానికి మంగళవారం నాడు, ముఖ్యఅతిథిలు,గా అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఓరుగంటి బిక్షమయ్య సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ ఉస అనిల్ కుమార్, పాల్గొన్నారు.ఈ సందర్భంగా, వారు నూతన గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, కుటుంబ సభ్యులకి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంక మల్ల, కొండలరావు, కొండ బత్తల ఉపేందర్,అకిటి హనుమత్ రెడ్డి, వెంకటరెడ్డి,పూజల అంజయ్య,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లరేపాకలో సంప్రదాయబద్ధంగా జమ్మి పూజలు

**పాత రోజులను గుర్తు చేసిన దసరా వేడుకలు.**



**రెడ్లరేపాక,అక్టోబరు 21 (తొలివార్త):** దసరా పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో సంప్రదాయబద్ధంగా జమ్మి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, సంప్రదాయ పాటలు పాడుతూ గ్రామస్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో జమ్మి చెట్టు వద్దకు చేరుకున్న గ్రామస్థులు ముందుగా సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి, దసరా పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పూర్వకాలం నుంచి వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామీణ జీవనశైలిని, సంస్కృతీ సంప్రదాయాల ప్రాధాన్యతను చాటిచెప్పింది. పాత జ్ఞాపకాలను గుర్తుచేసిన జమ్మి పూజ ప్రస్తుత ఆధునిక కాలంలో పాత పండుగ సంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో రెడ్లరేపాక గ్రామంలో నిర్వహించిన జమ్మి పూజా కార్యక్రమం పలువురికి పాత రోజులను గుర్తుచేసింది. గ్రామస్థులంతా కలిసి సంప్రదాయ పాటలు పాడుతూ, జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేయడం పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడంతో మంచి స్పందన లభిస్తోంది. గ్రామీణ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వీడియోను చూసిన పలువురు అభినందనలు తెలియజేస్తూ, తమ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటున్నారు. ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు భావితరాలకు మన సంస్కృతి, ఆచారాలను పరిచయం చేయడానికి దోహదపడతాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. ఈ జమ్మి పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ మాద లావణ్య, శంకర్ గౌడ్, కందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థుల భాగస్వామ్యంతో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ వేడుకలు దసరా పండుగకు మరింత శోభను తీసుకొచ్చాయి.

## విజయదశమి పర్వదిన సందర్భంగా ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా వారి స్వగృహంనందు కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన జెస్సు అనిల్ కుమార్



**నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్,అక్టోబరు 21 (తొలివార్త):** ఈ రోజు ఆర్మూర్ లో అంకాపూర్ లో ఎమ్మెల్యే స్వగృహం నందు కలిసి నా సందర్భంగా వారు గత కొన్ని రోజుల క్రితం జరిగినటువంటి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎన్నికలలో గెలుపొందడమే కాకుండా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నియామకమైనందుకు నన్ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు శాలువా తో సన్మానం చేసి మిఠాయి తినిపించడమైనది. అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు తగిన సహాయ సహకారాలు అందించడమే కాకుండా యువకులలో రక్తదానం విషయంలో చైతన్యాన్ని కలిగించి రక్తదాన శిబిరాలను అధిక మొత్తంలో నిర్వహించాలని ఈ సందర్భంగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది జక్కుల శ్రీధర్, ఐడియా సాగర్, నరేష్ చారి, మచ్చర్ల మహేష్, గంగ నర్సయ్య, గోపి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధ్యక్షతన

**నల్గొండ వరంగల్ ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం**



**భద్రాద్రి జిల్లా అక్టోబరు 21 (తొలివార్త):** ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలి సమావేశంలో నేతల పిలుపు భద్రాచలం పట్టణ కేంద్రంలో తెలంగాణ టూరిజం హాల్‌లో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రాంసహాయం రఘురాం రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఎమ్మెల్సీ మరియు భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జ్ కేతావత్ శంకర్ నాయక్ భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటి దేవి ప్రసన్న మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పెరిక కార్పొరేషన్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ గారు, భద్రాచలం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ...గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, నియోజకవర్గంలోని పట్టభద్రులను సమన్వయం చేసుకుంటూ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి పట్టభద్ర ఓటరును కలిసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం క్షేత్రస్థాయిలో సమష్టిగా పనిచేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో ఎన్నికల ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ... పట్టభద్రుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, విద్యావంతుల ఆకాంక్షలకు ప్రాధాన్యత కల్పించడం తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టభద్రుల అభ్యున్నతికి కృషి చేస్తూ, వారి సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తనకు మద్దతుగా నిలిచి, ఎన్నికల్లో విజయం సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాచరణ, పట్టభద్ర ఓటర్లను కలవడం, పార్టీ శ్రేణుల సమన్వయం, అభ్యర్థి విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో పేదలకు విజయాలు కలగాలి విజయదశమి దసరా భారతీయుల గొప్ప పండుగ రాష్ట్ర ఓబీసీ జాతీయ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు గూడ ఐలయ్య గౌడ్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబరు 21 (తొలివార్త): ప్రతి నిధి.** రుడామేస్త్రి నగర్ మగ్దుం నగర్ జగదిరిగుట్టలో విజయదశమి దసరా జమ్మి పూజలు కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య గౌడు దంపతుల ఆధ్వర్యంలో ప్రజలు పెద్ద ఎత్తున బొడ్రాయి వరకు జమ్మి చెట్టు వరకు ర్యాలీగా వెళ్లి ఘనంగా జమ్మి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ జమ్మి పూజా చాలా పవిత్రమైనదని మహాభారతంలో పాండవులు లంకా విజయానికి భగవాన్ శ్రీరాములు జమ్మికి పూజలు నిర్వహించి విజయాన్ని పొందారు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ప్రజలందరికీ విజయాలు కలగాలని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలని తెలంగాణ ప్రజలు విజయ విజయాలు సాధించాలని ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ అడ్వకేట్ సాయి పూజ రోహిత్ గౌడ్ దసరా జమ్మి పూజ కమిటీ గూడ సాయి ప్రవీణ్ గౌడ్ భాస్కర్ ఓరిగంటి విటల్ ఫోటో స్టూడియో ప్రభు యాదగిరి మంగా సులోచన మల్లారెడ్డి లక్ష్మీ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దసరా వేడుకల్లో ఘర్షణ.. యువకుడిపై కత్తితో హత్యాయత్నం

**ప్రొద్దుటూరులో ఘటన..**

**నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన వలిగొండ పోలీసులు**

**వలిగొండ, అక్టోబరు 21 (తొలివార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం దసరా పండుగ వేడుకల సందర్భంగా ఏర్పడిన ఘర్షణలో ఓ యువకుడిపై కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటనలో నలుగురు నిందితులను వలిగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 20వ తేదీ రాత్రి సుమారు 11 గంటల సమయంలో ప్రొద్దుటూరు గ్రామంలో దసరా పండుగ వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కొందరు యువకులు సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసుకుని నృత్యాలు చేస్తుండగా, గతంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఏర్పడిన పాత కక్షల నేపథ్యంలో పెద్దబోయిన నవీన్, పెద్దబోయిన అజయ్, పెద్దబోయిన గోపాల్, గజ్జి మహేష్ అక్కడికి వచ్చారు. సౌండ్ బాక్సులను తన్ని గొడవకు దిగడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది.

**కత్తితో వెనుక భాగంలో దాడి**

అదే రోజు రాత్రి తిరిగి అక్కడికి వచ్చిన నిందితుల్లో పెద్దబోయిన నవీన్ అనే వ్యక్తి పెద్దబోయిన వెంకటేష్‌పై కత్తితో దాడి చేసినట్లు పోలీసుల ప్రెస్‌నోట్‌లో పేర్కొన్నారు. ఈ దాడిలో వెంకటేష్ వెనుక భాగంలో తీవ్ర రక్తగాయమైంది. దీంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.

**కేసు నమోదు.. నలుగురి అరెస్ట్**

ఈ ఘటనపై బాధితుడి తండ్రి పెద్దబోయిన కాంతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు దర్యాప్తు చేపట్టి, ఘటనకు సంబంధించి పెద్దబోయిన నవీన్, పెద్దబోయిన అజయ్, పెద్దబోయిన గోపాల్, గజ్జి మహేష్‌లను అక్టోబర్ 21న అరెస్ట్ చేశారు. అరెస్ట్ అనంతరం నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు**

గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఘర్షణలకు పాల్పడినా, కత్తులు వంటి మారణాయుధాలతో దాడులకు దిగినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వలిగొండ పోలీసులు హెచ్చరించారు. ప్రజలు పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి గొడవలకు తావివ్వకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా ఘర్షణలు లేదా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబరు 21 (తొలివార్త): ప్రతి నిధి.** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కేపీ.వివేకానంద్ తన పుట్టిన రోజు సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని నగరంలోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు , జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహం చూపుడు వేలు ధ్వంసం.!

**జీడిమెట్ల పీఎస్‌లో ఫిర్యాదు**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,అక్టోబరు 21 (తొలివార్త): ప్రతి నిధి.** విగ్రహం కనిపించకుండా చేసి అవమానించారని ఆరోపించిన మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గోపాస్ రవీందర్.ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ : గాజులరామరం చౌరస్తాలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం చూపుడు వేలు విరిగిపోవడంపై జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు నమోదైంది. ఫ్లెక్సీ కట్టే సమయంలో విగ్రహం చూపుడు వేలు ధ్వంసం చేయడంతోపాటు, విగ్రహం కనిపించకుండా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి అంబేడ్కర్‌ను అవమానించారని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గోపాస్ రవీందర్ ఆరోపించారు. ఈ ఘటనపై ఆయన జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. అంబేడ్కర్ విగ్రహానికి నష్టం కలిగించిన వారిపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# స్వర్ణగిరిలో వైభవోపేతంగా పవిత్రోత్సవ సందడి!

**ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు..**

**వివిధ వాహన సేవలతో ఆధ్యాత్మిక వైభవం**



**భువనగిరి, అక్టోబరు 21 (తొలివార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ సమీపంలోని మణెపల్లి హిల్స్‌పై వెలసిన స్వర్ణగిరి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యక్షేత్రంలో పవిత్రోత్సవాల సందడి నెలకొంది. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందించేలా ఈ నెల 22 నుంచి 26వ తేదీ వరకు ఐదు రోజుల పాటు పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. తెలంగాణలో ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా గుర్తింపు పొందుతున్న స్వర్ణగిరి ఆలయంలో స్వామివారికి నిత్యం వివిధ పూజలు, సేవలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల సందర్భంగా వేదమంత్రోచ్చారణలు, ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, పుష్పాలంకరణలు, వివిధ వాహన సేవలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకోనుంది.

**ఐదు రోజుల పాటు విశేష కార్యక్రమాలు**

పవిత్రోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 22న ఉత్సవరాంభం, స్నపన కార్యక్రమం, సూర్యప్రభ వాహన సేవ, పెద్దశేష వాహన సేవ నిర్వహించనున్నారు. 23న వేద పారాయణం, గజ వాహన సేవ, అంకురార్పణ, పవిత్రాధివాసం, హనుమంత వాహన సేవలు జరగనున్నాయి. అక్టోబర్ 24న పవిత్రాధివాస హోమం, వసంతోత్సవం, కల్పవృక్ష వాహన సేవ, చంద్రప్రభ వాహన సేవ నిర్వహించనున్నారు. 25న సహస్ర తులసి నామార్చన, చిన్నశేష వాహన సేవ, సర్వభూపాల వాహన సేవలు జరగనున్నాయి. చివరి రోజైన అక్టోబర్ 26న అష్టోత్తర శత కలశాభిషేకం, మహాపూర్ణాహుతి, పవిత్రావరోహణం, గోదోహనం, గరుడ వాహన సేవలతో పవిత్రోత్సవాలను ముగించనున్నారు.

**పవిత్రోత్సవాలకు ప్రత్యేక ప్రాధాన్యత**

ఆలయ సంప్రదాయాల్లో పవిత్రోత్సవాలకు విశిష్ట స్థానం ఉంది. వివిధ పూజా కైంకర్యాల్లో తెలిసీ తెలియక జరిగిన లోపాల నివృత్తి కోసం ఆగమ సంప్రదాయాల ప్రకారం ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. పవిత్రమాలల సమర్పణ, హోమాలు, ప్రత్యేక అర్చనలు వంటి కార్యక్రమాలు ఈ ఉత్సవాల్లో భాగంగా ఉంటాయి. స్వామివారి పవిత్రోత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకోవడం భక్తులకు ఆధ్యాత్మికంగా ప్రత్యేక అనుభూతిని అందిస్తుంది. ఐదు రోజుల పాటు నిర్వహించే పూజలు, వాహన సేవలను తిలకించేందుకు భక్తులు స్వర్ణగిరి క్షేత్రాన్ని సందర్శించనున్నారు. స్వర్ణగిరి ఆలయంలో నిర్వహించనున్న ఈ పవిత్రోత్సవాలు భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రాంతంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత విస్తరించనున్నాయి. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయ అధికారిక ప్రకటనలు, సేవల సమయాలను అనుసరించి భక్తులు తమ దర్శనాన్ని, సేవల్లో పాల్గొనే కార్యక్రమాలను ప్రణాళిక చేసుకోవచ్చు.

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె హెచ్ ఆర్ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన దమ్మని శ్రవణ్ కుమార్.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబరు 21 (తొలివార్త):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం. దసరా పండుగను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ కొలను హనుమంత్ రెడ్డి కి కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధమ్మని శ్రవణ్ కుమార్. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆ అమ్మవారి కృపతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో. సుఖ సంతోషాలతో. ఎల్లప్పుడూ జీవనం కొనసాగించాలని కోరుచు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కే ఎం గౌరీష్ మేడ్చల్ జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్. బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్. తెలంగాణ.ఉద్యమకారులు. కాంగ్రెస్ నాయకులు. గ్రేటర్ మాజీ సెక్రెటరీ గుమ్మడి మధుసూదన్ రాజు. బౌదురుపల్లి శ్రవణ్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా దేవి నిమజ్జన వేడుకలు



**తుర్కపల్లి అక్టోబరు 21 (తొలివార్త):** తుర్కపల్లి మండల కేంద్రంలోని అంగడి బజార్ లో అమ్మవారిని ప్రతిష్టించి పది రోజులపాటు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం శ్రీ దుర్గా దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ ఊరేగింపుగా నిమజ్జన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. పది రోజులపాటు అమ్మవారి కరించిన చీరలను, అమ్మవారి త్రిశూలం, ఖడ్గము, దండ తదితర వస్తువులను వేలంపాటలో భక్తులు దక్కించుకున్నారు. శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారికి ధరించిన చీరను పిడుగు ఐలయ్య 5000 రూపాయలు, శ్రీ గాయత్రీ దేవి అమ్మవారికి ధరించిన చీరను బోయిని శివకుమార్ 4000 రూపాయలు, శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవారికి ధరించిన చీరను తలారి నాని 3100, శ్రీ మహా చండి దేవి అమ్మవారికి ధరించిన చీరను పల్లె శివ 4100 రూపాయలు, శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అమ్మవారు అలంకరించిన చీరను కోట ప్రభాకర్ 6000 రూపాయలు, శ్రీ మహాలక్ష్మి అమ్మవారు ధరించిన చీరను పల్లె వేణు 11600 రూపాయలు, శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారు కి ధరించిన చీరను బొడ్డేల్లి ఆగయ్య 18,500 రూపాయలు, శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ధరించిన చీరను బాలయ్య 22,500 రూపాయలు, శ్రీ మహిసాసుర మర్దిని అమ్మవారికి అలంకరించిన చీరను కొలను బిక్షపతి 21,100 రూపాయలు,శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారికి ధరించిన చీరను కందుకూరి లక్ష్మీ నరసయ్య 16,500 రూపాయలు, అమ్మ వారి ఖడ్గాన్ని గంగారబోయిన శివ 51, 300 రూపాయలు, అమ్మవారి త్రిశూలాన్ని పగుడాల తరుణ్ 22,200 రూపాయలు లక్ష్మీదేవి దండను ఎలగల బాలయ్య 17 వేల రూపాయలకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల సాయి, ఆకుల వినయ్, ఎలగల భాను, నవీన్, కళాసికం జగదీష్, బాలు, పాముల బాలకృష్ణ, గణేష్ ,సాయి, భవాని మాత మాల ధారణ భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మణుగూరు లో రోడ్డు ప్రమాదం...

**సారపాక యువకుడు మృతి....**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబరు 21 (తొలివార్త):** భద్రాద్రి జిల్లా మణుగూరు మండలం సింగరేణి ఏరియాలోని పీవీ కాలనీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సారపాక కు చెందిన యువకుడు మృతి చెందాడు. ఈ ఘటాన స్థానికంగా విషాదాన్ని నింపింది. పోలీసులు సమాచారం ప్రకారం, బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ శివారు విజయనగరం కాలనీ చెందిన పాక నవీన్ అనే యువకుడు బైక్ పై ప్రయత్నిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. బైక్ పై ముగ్గురు ప్రయాణిస్తున్న సమయంలో మరో మహిళను ఢీకొట్టి కింద పడినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంలో నవీన్ తలకు బలమైన గాయలు కావడంతో మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు, ఘటనకు సంబంధించిన ఇతర వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# పోలీసు శాఖలో భారీ మార్పులు

**కొలిక్కి వస్తున్న డీఎస్పీ ఆపై స్థాయి పదోన్నతులు**

**తెలంగాణ పోలీసు యంత్రాంగంలో క్రియాశీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి**

**గతంలోని పలు వివాదాలు తొలగిపోవడంతో రాష్ట్రంలోని డీఎస్పీ ఆపై స్థాయి పోస్టుల పదోన్నతులకు మార్గం సుగమమైంది.**




తెలంగాణ పోలీసు యంత్రాంగంలో క్రియాశీలక మార్పులు రానున్నాయి. కొత్తగా శిక్షణ పూర్తి చేసిన 112 మంది డీఎస్పీలు అందుబాటులోకి రానున్నారు. మరోవైపు కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న 1995, 96 బ్యాచ్‌ల డీఎస్పీల పదోన్నతుల వివాదం పరిష్కారం దిశగా సాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన వివిధ విభాగాలకు అధికారుల కొరత తీరనుంది. దీని కోసం కసరత్తులు ప్రారంభమయ్యాయి. ఇటీవల 112 మంది డీఎస్పీలు తెలంగాణ పోలీస్ అకాడమీలో తమ శిక్షణను పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. వారిలో కొందరికి గ్రేహౌండ్స్‌లో, మరికొందరికి ఇతర విభాగాలలో క్షేత్రస్థాయి శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత వారికి ప్రొబేషనర్లుగా బాధ్యతలు అప్పగిస్తారు. దీనికి మరికొన్ని నెలల సమయం పడుతుంది.ప్రస్తుతం తెలంగాణలో సుమారు 450 మంది డీఎస్పీలు అందుబాటులో ఉన్నారు. 1995, 96 బ్యాచ్‌ల చుట్టూ ఉన్న వివాదం నేపథ్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకేసారి సుమారు 140 డీఎస్పీ స్థాయి సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించింది. దీంతో చాలా మంది సీఐలు డీఎస్పీలుగా పదోన్నతి పొందారు. వారందరినీ ఒకే దశలో సర్దుబాటు చేయడం కష్టమైంది.అనంతరం ఈగల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, హైడ్రా వంటి కొత్తగా ఏర్పడిన విభాగాల కారణంగా కొంత ఉపశమనం లభించింది. ఇప్పుడు మరో 112 మంది డీఎస్పీలు అందుబాటులోకి రానున్నారు. వారు అందుబాటులోకి రాకముందే ప్రస్తుతం ఉన్న కొంతమందికి అదనపు ఎస్పీలుగా పదోన్నతి కల్పించాల్సి ఉంది. అయితే 1995, 96 బ్యాచ్‌లకు సంబంధించిన వివాదం పదోన్నతులకు అడ్డంకిగా మారింది.ఇటీవల డీజీపీ సీవీ ఆనంద్ ఈ రెండు బ్యాచ్‌ల అధికారులతో సమావేశం నిర్వహించారు. వివాదం కొనసాగుతున్నంత కాలం పదోన్నతులు జరగకపోతే అందరికీ అన్యాయం జరుగుతుందని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అంతకుముందు ఉన్న కోర్టు కేసులను ఉపసంహరించుకుంటే అందరికీ న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఫలితంగా అనేకమంది కోర్టు కేసులను ఉపసంహరించుకున్నారు.ప్రస్తుతం అదనపు ఎస్పీ స్థాయిలో 37 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటి భర్తీకి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. 37 మంది అదనపు ఎస్పీలను భర్తీ చేస్తే, అక్కడ డీఎస్పీ పోస్టులు ఖాళీ అవుతాయి. ఈ పదోన్నతి ప్రక్రియ ప్రారంభమయ్యాక డీఎస్పీ స్థాయి పోస్టులు క్రమం తప్పకుండా ఖాళీ అవుతూ ఉంటాయి. అదనపు ఎస్పీ, నాన్‌క్యాడర్ ఎస్పీ పోస్టుల ఖాళీలను కూడా భర్తీ చేస్తారు. దీనివల్ల డీఎస్పీలు, ఉన్నత స్థాయి అధికారుల కొరత తొలగిపోతుంది. శాంతి భద్రతల పర్యవేక్షణ మెరుగుపడుతుంది.

# ఏపీలో మొదలైన పరిషత్ పోరు

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్లు**

**రాష్ట్రంలో పరిషత్ ఎన్నికల కోలాహలం మొదలైంది.**

**ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం**



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల సమరం మరింత వేడెక్కింది. గ్రామీణ ప్రాంతాల్లో పరిషత్ పోరుకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఎంపీటీసీ, జెడ్పీటీసీలతో పాటు మండల, జిల్లా పరిషత్ అధ్యక్ష స్థానాలకు ఇవాళ్టి నుంచి నామినేషన్ల పర్వం మొదలుకానుంది. ఉదయం 11 గంటల నుంచి అధికారులు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను చేపట్టనున్నారు. మండల పరిషత్, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఇందుకోసం ప్రత్యేకంగా అన్ని ఏర్పాట్లు చేశారు.రాష్ట్రంలో మొత్తం 28 జిల్లా ప్రజాపరిషత్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 663 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా, అందులో 659 స్థానాలకు మాత్రమే ఇప్పుడు ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన నాలుగు స్థానాలకు అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదు. అలాగే మొత్తం 659 మండల ప్రజాపరిషత్‌ల పరిధిలో 9,858 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటిలో 29 స్థానాలు మినహాయించి, మిగిలిన 9,829 ఎంపీటీసీ స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నోటిఫికేషన్ ఇచ్చింది. ఈ మేరకు నేటి నుంచి అభ్యర్థులు తమ నామపత్రాలను దాఖలు చేయనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పరిషత్ పోరులో ఓటర్ల సంఖ్య భారీగా ఉంది. సుమారు 2 కోట్ల 81 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నామినేషన్లు వేసే అభ్యర్థుల సంఖ్య, వారి వెంట వచ్చే మద్దతుదారుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తమయ్యారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్ఈసీ ఆదేశాల మేరకు పకడ్బందీగా నామినేషన్ల స్వీకరణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.

# వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం

**ఈ అంశాలపైనే చర్చ!**

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించి వచ్చే వారంలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డులు సమావేశం కానున్నాయి**




తెలుగు రాష్ట్రాల నీటి అంశాలకు సంబంధించి వచ్చే వారం రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల భేటీల్లో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాల వాటాకు సంబంధించి ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించిన పరస్పర ఫిర్యాదులు, పోలవరం, టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు సహా ఇతర అంశాలు బోర్డు సమావేశాల్లో ప్రస్తావనకు రానున్నాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించిన అంశాలు మరోమారు చర్చనీయాంశం కానున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల అనుమతులు, పరస్పర ఫిర్యాదులపై చర్చించేందుకు ఈ నెలలో రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, 30వ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు పాల్గొననున్నారు. ఇప్పటికే పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల్లో జరిగే చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.కృష్ణా నదీ జలాల పంపిణీ అంశం మరోసారి కేఆర్ఎంబీ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలపై ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. ఈనెల 26న జరిగే బోర్డు సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి వరకు 66, 34 నిష్పత్తిలోనే పంపకాలు జరగాలని ఏపీ అంటోంది. తెలంగాణ మాత్రం విభేదిస్తోంది. కృష్ణా బేసిన్ అధికంగా ఉన్నందున అందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలని అంటోంది. 70, 30 నిష్పత్తిన కృష్ణా జలాలు వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతోంది. రెండు రాష్ట్రాల భిన్న వాదనల నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో జరగనున్న చర్చ కీలకం కానుంది.ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో కొద్దిపాటి ప్రవాహాల నేపథ్యంలో నీటి నిర్వహణ కీలకంగా మారింది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న జలాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ జలాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలు, నీటి విడుదలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. సాగునీటి అవసరాలతోపాటు పట్టణాలు, గ్రామాల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం కూడా కీలకంగా మారింది. రెండు రాష్ట్రాల నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు ఉన్నాయి.గతంలో కృష్ణా బోర్డుకు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. దాంతో ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగం, ఇతర అభ్యంతరాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన, నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రెండు రాష్ట్రాలు ఇప్పటికే బోర్డులకు ఫిర్యాదులు చేశాయి. ప్రాజెక్టుల అనుమతులు, నీటి వినియోగం, నిబంధనల అమలు వంటి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. బోర్డు సమావేశాల్లో ఆయా ఫిర్యాదులను ప్రస్తావించి, సంబంధిత అంశాలపై స్పష్టత కోరే అవకాశం ఉంది. ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల స్థితి, బోర్డుల పరిధి, రాష్ట్రాలు పాటించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై కూడా సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నదీ జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశం కూడా సమావేశాల్లో ప్రస్తావనకు రానుంది. గతంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ అందులో కొన్ని సరిగ్గా పనిచేయడం లేదు. వాటి స్థానంలో కొత్తగా ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు మరికొన్ని చోట్ల కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. దీంతో నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశంపై కూడా చర్చ జరగనుంది.కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల నిర్వహణ, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలు కూడా ప్రస్తావనకు రానున్నాయి. బోర్డులకు రెండు రాష్ట్రాల నుంచి రావాల్సిన నిధుల అంశంపై చర్చ జరగనుంది. ఈనెల 30న జరిగే గోదావరి బోర్డు సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్స్ అంశం కూడా ప్రస్తావకు వచ్చే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టు కారణంగా ఎగువ ప్రాంతాల్లో నీటి మట్టాలు, ముంపు ప్రభావం, సంబంధిత ప్రాంతాలపై పడే పరిణామాలపై గతంలోనే తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. అధ్యయనం చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. ఆ మేరకు తగిన చర్యలు తీసుకుంటామని ప్రాజెక్టు అథారిటీ గతంలో తెలిపింది. జీఆర్ఎంబీ సమావేశంలో ఆ అంశంపై మరోమారు చర్చ జరిగే అవకాశం ఉంది. వీటితోపాటు రెండు రాష్ట్రాలకు సంబంధించిన ఇతర అంశాలు కూడా.. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో చర్చకు రానున్నాయి.

# సూర్యాపేటలో పేలుడు కలకలం

**గ్యాస్ సిలిండర్ లీకేజీతో భారీ నష్టం**

**సూర్యాపేటలోని శ్రీసాయి సూపర్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్ పేలుడు**

**గ్యాస్ లీక్ కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా**

**ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

**ప్రాణనష్టంపై ఇంకా స్పష్టత రాలేదని వెల్లడి**



సూర్యాపేట పట్టణంలో దసరా పండుగ వేళ భారీ పేలుడు సంభవించింది. స్థానిక పీఎస్ఎస్ఆర్ సెంటర్ సమీపంలోని శ్రీసాయి సూపర్ మార్కెట్‌లో మంగళవారం గ్యాస్ సిలిండర్ పేలింది. ప్రమాద ధాటికి సూపర్ మార్కెట్ భవనం తీవ్రంగా ధ్వంసమైంది.గ్యాస్ లీకేజీ కారణంగానే సిలిండర్ పేలి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయాందోళనలతో పరుగులు తీశారు. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రమాదంలో తమకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని సూపర్ మార్కెట్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ఎవరికైనా గాయాలయ్యాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

# మాతృశ్రీ కాలేజీ దాండియా విషాదం: నిర్లక్ష్యం వహించిన ముగ్గురి అరెస్ట్

**ఈవెంట్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని నిర్ధారణ**

**ప్రమాదంలో విద్యార్థిని సోనా నారాయణదాస్ మృతి, 22 మందికి గాయాలు**

**బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం**



రంగారెడ్డి జిల్లా నాదర్‌గూల్‌లోని మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో దాండియా వేడుకల సందర్భంగా చోటుచేసుకున్న ఘోర ప్రమాదానికి సంబంధించి పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈవెంట్ నిర్వహణలో అజాగ్రత్త, నిర్లక్ష్యం వహించారనే ఆరోపణలపై సాకేత్, పునీత్, నిశాంతి యాదవ్‌లను ఆదిభట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.వివరాల్లోకి వెళ్తే.. దసరా పండుగ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఉత్సాహంగా దాండియా ఆడుతుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. వేడుకల కోసం ఏర్పాటు చేసిన భారీ లైటింగ్ పోల్ ఒక్కసారిగా విద్యార్థులపై కూలిపోయింది. ఈ ఘటనలో వనపర్తికి చెందిన బీటెక్ ప్రథమ సంవత్సరం విద్యార్థిని సోనా నారాయణదాస్ (18) తీవ్ర గాయాలతో మృతి చెందగా, మరో 22 మంది విద్యార్థులు గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని కామినేని, ప్రత్యూష ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.ప్రాథమిక విచారణలో భాగంగా, ఈవెంట్ కోసం ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడమే ప్రమాదానికి ప్రధాన కారణమని పోలీసులు నిర్ధారించారు. కళాశాల యాజమాన్యం కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు.ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపం తెలియజేసిన ఆయన, గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేయడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును మరింత వేగవంతం చేశారు.

# తిరుమలలో తాత్కాలికంగా సిఫార్సు లేఖలు నిలిపివేత

**శ్రీవారి దర్శనం, వసతి కోసం సిఫార్సులను స్వీకరించబోమని వెల్లడి**

**వ్యక్తిగతంగా వచ్చే ప్రొటోకాల్ వీఐపీలకు యథావిధిగా సౌకర్యాలు**

**సామాన్య భక్తులకు దర్శన, వసతి స్లాట్లు పెరిగే అవకాశం**

**ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఆంక్షలు కొనసాగింపు**



ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లో ఉన్నందున, శ్రీవారి దర్శనం, వసతి సౌకర్యాల కోసం ఇచ్చే వీఐపీ సిఫార్సు లేఖలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు జారీ చేసే సిఫార్సు లేఖలను ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు స్వీకరించబోమని టీటీడీ స్పష్టం చేసింది. ఈ నిర్ణయం వల్ల భక్తుల రద్దీని నియంత్రించడంతో పాటు పారదర్శకతను పాటించడం సాధ్యమవుతుందని అధికారులు వెల్లడించారు. అయితే, ప్రొటోకాల్ పరిధిలోకి వచ్చే ప్రముఖులు వ్యక్తిగతంగా తిరుమలకు వస్తే, వారికి నిబంధనల మేరకు దర్శనం, వసతి సౌకర్యాలు కల్పిస్తామని, వారి పేరుతో ఇతరులు సిఫార్సు లేఖలు తీసుకువస్తే అనుమతించబోమని స్పష్టం చేసింది.సిఫార్సుల కోటాను నిలిపివేయడం వల్ల ఆ స్లాట్లు సామాన్య భక్తులకు అందుబాటులోకి వస్తాయని, తద్వారా వారికి త్వరితగతిన దర్శనం, వసతి లభించే అవకాశాలు మెరుగవుతాయని టీటీడీ వర్గాలు భావిస్తున్నాయి. భక్తులు ఈ మార్పును గమనించాలని, సిఫార్సు లేఖలతో తిరుమలకు వచ్చి ఇబ్బందులకు గురికావొద్దని టీటీడీ విజ్ఞప్తి చేసింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయి, కోడ్ ముగిసే వరకు ఈ ఆంక్షలు అమలులో ఉంటాయని వెల్లడించింది.

# నేను చేసిన తప్పులకు నన్ను క్షమించండి: ప్రజలకు జేసీ ప్రభాకర్ రెడ్డి విన్నపం

**కేతిరెడ్డి, భోగాతి నారాయణ రెడ్డిలను నమ్మవద్దన్న జేసీ ప్రభాకర్ రెడ్డి**

**యల్లనూరు మండల ప్రజలు ఫ్యాక్షన్ గొడవలకు దూరంగా ఉండాలని సూచన**

**ఫ్యాక్షన్ రాజకీయాలతో ఎన్నో కుటుంబాలు నాశనమయ్యాయని తీవ్ర ఆవేదన**



తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. యల్లనూరు మండల ప్రజలు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి, భోగాతి నారాయణ రెడ్డిలను అస్సలు నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫ్యాక్షన్ గొడవలకు, ప్రలోభాలకు దూరంగా ఉండాలని ప్రజలకు ఆయన హితవు పలికారు.ఈ సందర్భంగా జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... "భోగాతి నారాయణ రెడ్డి నాకు అత్యంత సన్నిహితుడైనప్పటికీ, రాజకీయాల విషయంలో ఆయన్ను నమ్మొద్దు. గతంలో ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎన్నో కుటుంబాలు నాశనమయ్యాయి. ఆ నష్టాన్ని తలుచుకుంటే ఇప్పుడు కూడా బాధ కలుగుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాను చేసిన తప్పులకు ప్రజలు క్షమించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.నాయకుల మధ్య ఉండే వ్యక్తిగత విభేదాలు శత్రుత్వానికి దారితీయకూడదని, వాటి వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదని జేసీ అన్నారు. "నాయకులు రాజకీయంగా పోటీ పడండి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల్లో తలపడండి. అంతేగానీ, అనవసర గొడవల్లోకి ప్రజలను లాగవద్దు. ఎన్నికల ద్వారానే ప్రజల మద్దతు పొందండి" అని ఆయన నాయకులకు సూచించారు. నాయకుల మధ్య వివాదాలతో సామాన్యులు నష్టపోకూడదనేదే తన ఉద్దేశమని జేసీ స్పష్టం చేశారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
గురువారం 22 - 10 - 2026

## ఈ పండు చిన్నగా ఉన్నా చేసే మేలు మాత్రం చాలా పెద్దది వైరస్‌లు కూడా దగ్గరికి రావు



ఈ పండ్లలో విటమిన్ సి స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ వల్ల తెల్లరక్త కణాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి బాగా పని చేస్తుంది. దీని వల్ల వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. లీచీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణాలను రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ దాడికి గురైన కణాలు బలహీనపడకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. లీచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు హాయిగా ఉంటుంది. కడుపు నుంచి వెలువడే జ్యూసులు సమతుల్యంగా పని చేస్తాయి. ఫలితంగా జీవక్రియ సరిగా సాగుతుంది. లీచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గే వారు తినేందుకు మంచి ఆప్షన్. ఆకలి అదుపులో ఉంటుంది. శక్తి తగ్గకుండా ఉండేలా చేస్తుంది. లీచీ తినడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందులో కాపర్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఖనిజాలు రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా చక్కగా జరిగేలా చేస్తాయి. శరీర భాగాలన్నిటికీ రక్తం సరిగ్గా చేరుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యకు లీచీ మంచి పరిష్కారం. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరం తేమగా ఉంటుంది. అలసట అనిపించదు. శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. లీచీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చర్మంపై పేరుకున్న మురికిని తొలగిస్తుంది, కాంతిని పెంచుతుంది. అంతేకాకుండా మొటిమలు, ఇతర చర్మ సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. లీచీ పండ్లు తినడం వల్ల మన శరీరానికి చాలా మంచి జరుగుతుంది. ఇందులో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటాయి కాబట్టి వీటిని రోజూ తినడం చాలా మంచిది. తక్కువ క్యాలరీలు ఉండి ఎక్కువ ఆరోగ్యాన్నిచ్చే లీచీ పండ్లను అందరూ తరచుగా తినడానికి ప్రయత్నించాలి.

## ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా



సపోటా పండు ఆరోగ్యానికి అనేక లాభాలను ఇస్తుంది. ప్రతిరోజూ ఈ పండును ఆహారంలో చేర్చితే శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందుతాయి. జీర్ణక్రియ బాగా జరుగుతుంది. చర్మం, కళ్ళు, ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది. అన్ని వయసులవారు ఈ పండును నిత్యం తీసుకోవచ్చు. సపోటా తీయగా రుచిగా ఉండే పండు. ఇది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. రోజు సపోటా తింటే రోగాలు దరిచేరవు. శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పండు తినవచ్చు. సపోటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి రక్షణగా పని చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. సపోటా లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం బాగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం ఉండే వారికి ఇది చాలా మంచిది. అజీర్ణం సమస్యలు తగ్గుతాయి. ఆహారం సరిగ్గా అరిగేలా సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో అవసరం. ఇవి సపోటాలో పుష్కలంగా ఉంటాయి. చర్మం తేలికగా కళ తప్పకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి. చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయపడతాయి. సపోటాలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. బీపీ ఎక్కువగా ఉండే వారు తినడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండటానికి కూడా ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే సపోటా తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అలసట అనిపించకుండా ఉంటుంది. సపోటాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అధిక బరువు ఉన్నవారికి ఇది అనుకూలంగా పనిచేస్తుంది. తక్కువగా తిన్నా తృప్తిగా అనిపిస్తుంది. ఈ పండులో కాల్షియం, ఫాస్పరస్, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు బలం వస్తుంది. దంతాలు గట్టిగా మారతాయి. శరీర నిర్మాణం బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. వయస్సు పెరిగిన వారికీ ఇది మంచిది. సపోటాలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ బాగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. చూపు బలంగా ఉండేందుకు ఇవి సహాయపడతాయి. కంటి పొడి సమస్యలు తగ్గుతాయి. ఎక్కువగా స్క్రీన్ చూస్తున్న వారికి ఈ పండు మేలు చేస్తుంది.

## వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే



వేసవి వేడిని తట్టుకోవడానికి సహజమైన చల్లదనాన్ని అందించే ఆహారాలు తీసుకోవడం అవసరం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం చాలా ఉపయోగకరమైనది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా జీర్ణం, నిద్ర, ఒత్తిడి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఇది ఉపయోగపడుతుంది.

**వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే**

వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే పండ్లు, కూరగాయలూ తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం ముఖ్యమైనది. ఈ రసం తాగడం వల్ల శరీరానికి మంచిగా చలువ కలుగుతుంది. వేడి కారణంగా కలిగే అనేక సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. కీరదోసకాయ రసం తీసుకుంటే మన మెదడు చురుకుగా పని చేస్తుంది. మనసు ఏకాగ్రతగా మారుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. చదువు నేర్చుకునే విద్యార్థులు దీనిని తాగితే మంచి ఫలితం పొందగలరు. మొబైల్, టీవీ, పని ఒత్తిడి వల్ల ఆలోచనలు తారుమారవుతున్న ఈ రోజుల్లో ఇది సహాయపడుతుంది. ఈ రసం మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎప్పుడూ టెన్షన్‌తో ఉండే వ్యక్తులు కీరదోసకాయ రసం తాగితే మానసిక ప్రశాంతత పొందగలరు. ఇది శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. నిద్ర కూడా బాగా వస్తుంది. రోజూ ఉదయాన్నే తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కీరదోసకాయ రసంలో ఉండే పీచు, నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. భోజనం తిన్న తర్వాత అజీర్ణం, కడుపు నొప్పి, కాన్స్టిపేషన్ వంటి సమస్యలుంటే దీనిని తాగడం వల్ల ఉపశమనం కలుగుతుంది. చిన్నపిల్లలకూ పెద్దలకూ కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ రసం ఎముకల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచుతాయి. వయస్సు పెరిగేకొద్దీ ఎముకలు బలహీనమవుతుంటే కీరదోసకాయ రసం సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా మహిళలకు ఉపయోగపడుతుంది. ఈ రసం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది. రక్త ప్రవాహాన్ని సరిచేస్తుంది. గుండెకు మేలు కలిగించే పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇది గుండె సంబంధిత రుగ్మతల నివారణకు తోడ్పడుతుంది. కీరదోసకాయ రసం కండరాలకు బలం ఇస్తుంది. వ్యాయామం చేసే వారు దీన్ని తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు ఈ రసం తాగితే అలసట తగ్గుతుంది.

## వంట చేయడానికి ఎక్కువ టైమ్ పడుతోందా ఈ కిచెన్ హ్యాక్స్ తెలిస్తే నిమిషాల్లో రెడీ



ఉద్యోగం చేసే ఆడవారికే కాదు ఇంటి పట్టున ఉండే లేడీస్ కూడా ఈ పేరు వింటే కంగారు పడతారు. అదే ఈ రోజు ఏం వంట చేయాలి? అని.. వంట చేయడం అంత సులభం కాదు. అందులోనూ ఇంట్లో కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారు ఉంటే ఇక ఆ హడావిడి మామూలుగా ఉండదు. మండే వచ్చిందంటే మొదలయ్యే ఈ హంగామా మళ్లీ వారాంతం వరకు ఆడవారిని పరుగులు పెట్టిస్తుంటుంది. అందుకే ఈ టిప్స్ పాటిస్తే మీ వంట సమయం చాలా తేలికగా మారుతుంది... గంటల తరబడి కిచెన్ లో చెమటలు కక్కుతూ వంట చేయడం భారంగా మారుతోందా? అయితే, వంటగదిలో రోజువారీ పనులను సులభతరం చేసేందుకు కొన్ని సృజనాత్మక కిచెన్ హ్యాక్స్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే. ఈ హ్యాక్‌లు సాధారణ పద్ధతులతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా వంట చేసే సమయాన్ని సంతోషంగా మార్చుతాయి.

### ఉల్లిపాయలను సులభంగా కట్ చేయడం

ఉల్లిపాయలను కత్తిరించేటప్పుడు కళ్లు మండే సమస్యను తప్పించుకోవడానికి ఒక సులభమైన ఉపాయం ఉంది. ఉల్లిపాయలను కట్ చేయడానికి ముందు వాటిని పది నిమిషాల పాటు ఫ్రీజర్‌లో ఉంచితే, కళ్లలో నీరు రాకుండా సులభంగా కత్తిరించవచ్చు. ఈ ట్రిక్ వంటగదిలో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఇబ్బందిని తగ్గిస్తుంది.

### టమోటాల తొక్క తీయడం

టమోటాలను సాస్‌లు లేదా కూరల కోసం ఉపయోగించేటప్పుడు తొక్క తీయడం కొంత శ్రమతో కూడుకున్న పని. దీన్ని సులభతరం చేయడానికి, టమోటాలను ముందుగా ముప్పై సెకన్ల పాటు వేడి నీటిలో ముంచి, ఆ తర్వాత చల్లని నీటిలో వేయాలి. ఈ పద్ధతితో తొక్క సులభంగా ఊడిపోతుంది, సమయం మరియు శ్రమ రెండూ ఆదా అవుతాయి.

### వెల్లుల్లి సులభంగా ఒలిచే ఉపాయం

వెల్లుల్లి తొక్క తీయడం చాలా మందికి కష్టమైన పనిగా అనిపిస్తుంది. ఈ సమస్యను అధిగమించడానికి, వెల్లుల్లి గుండ్లను పది నుండి పదిహేను సెకన్ల పాటు మైక్రోవేవ్‌లో ఉంచితే తొక్క సులభంగా వచ్చేస్తుంది. ఈ సులభమైన ట్రిక్ వంటలో వేగాన్ని పెంచుతుంది.

### మసాలాలను తాజాగా ఉంచడం

మసాలా పొడులు ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే వాటిని సరైన రీతిలో నిల్వ చేయడం ముఖ్యం. మసాలాలను గాలి చొరబడని డబ్బాలలో ఉంచి, ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే వాటి సుగంధం మరియు రుచి ఎక్కువ కాలం నిలిచి ఉంటాయి. ఈ హ్యాక్ మీ వంటలకు రుచిని జోడిస్తూ సమయాన్ని ఆదా చేస్తుంది.

### కూరగాయలను వేగంగా ఉడికించడం

కూరగాయలను త్వరగా ఉడికించడానికి, వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, వేడి నీటిలో కొద్దిగా ఉప్పు వేసి ఉడికించడం ఉత్తమం. ఈ పద్ధతి వంట సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు కూరగాయల రుచిని కాపాడుతుంది.

### అరటిపండ్లను తాజాగా ఉంచే ట్రిక్

అరటిపండ్లు త్వరగా పాడవకుండా ఉండాలంటే, వాటి కాడలను ప్లాస్టిక్ ర్యాప్‌తో చుట్టడం ఒక సులభమైన ఉపాయం. ఈ హ్యాక్ అరటిపండ్లను ఎక్కువ రోజులు తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది, తద్వారా ఆహార వృథాను తగ్గిస్తుంది. ఉడికించిన గుడ్డును ఒలిచేటప్పుడు పెంకు సులభంగా రావాలంటే, గుడ్డును ఉడికించిన వెంటనే చల్లని నీటిలో వేసి, నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా కలపాలి. ఈ పద్ధతి గుడ్డు పెంకును సులభంగా తొలగించడంలో సహాయపడుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది.

## పరిగడపున చెంచా నెయ్యి చేసే అద్భుతం ఈ వ్యాధులన్నింటికి చెక్



నెయ్యి, భారతీయ వంటకాల్లో ఒక అద్భుతమైన పదార్థం, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలువబడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవడం నుండి రోగనిరోధక శక్తి పెరగడం వరకు అనేక లాభాలు ఉన్నాయి. అయితే, ఈ అలవాటు అందరికీ సరిపడకపోవచ్చు. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎవరు దీనిని తీసుకోకూడదనే విషయాలను వివరిస్తుంది. ఈ సమాచారం ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం మీకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. నెయ్యిలోని బ్యూటెరిక్ ఆమ్లం గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది జీర్ణ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఒక చెంచా నెయ్యి తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది.

### రోగనిరోధక శక్తిని పెంచడం

నెయ్యిలో విటమిన్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ అలవాటు సీజనల్ జబ్బులను నివారించడంలో మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

### శరీర శక్తిని పెంపొందించడం

నెయ్యిలోని మీడియం-చైన్ ఫ్యాటీ ఆమ్లాలు త్వరగా శక్తిగా మారతాయి. ఉదయాన్నే నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది, ఇది రోజంతా చురుకుదనాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది మెదడు స్పష్టతను మెరుగుపరచడంతో పాటు, అలసటను తగ్గిస్తుంది.

### చర్మం, జుట్టు ఆరోగ్యం

నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని పోషిస్తాయి, డ్రైనెస్ మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. అదే విధంగా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.

### ఎవరు నెయ్యి తీసుకోకూడదు?

ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం అందరికీ సరిపడకపోవచ్చు. గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, లేదా లాక్టోస్ ఇంటాలరెన్స్ ఉన్నవారు నెయ్యిని అతిగా తీసుకోవడం మానుకోవాలి. అలాగే, అధిక బరువు లేదా మధుమేహం ఉన్నవారు నెయ్యిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఈ అలవాటును ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం

## ఏ విటమిన్ తక్కువైనా మీ జుట్టుకు తిప్పలు తప్పవు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తీసుకోవాల్సిందే





జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి. జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పాడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

## ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా

## ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తింటే ఏమవుతుందో తెలుసా తప్పక తెలుసుకోండి



కాలంలో ఓట్స్ వాడకం బాగా పెరిగింది. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్‌ని ఎక్కువగా తింటున్నారు. పైగా పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా ఓట్స్ మంచివని చెబుతున్నారు. ఓట్స్‌లో ప్రొటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, పొటాషియం, ఐరన్, విటమిన్ బీ6, మెగ్నీషియం, కాల్షియం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. అందుకే ఓట్స్‌ని ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌గా చాలా మంది ఫాలో అవుతున్నారు. అయితే, మంచివని ఓట్స్‌ని రోజూ తింటున్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి.. ఓట్స్ లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి 1, విటమిన్ బి 5 వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఓట్స్‌లోని కరిగే ఫైబర్లు రక్తంలో గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయ పడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. కరిగే, కరగని ఫైబర్లు ఓట్స్‌లో ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఓట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా బరువు నియంత్రణలో ఉంటుంది. రోజు ఉదయాన్నే అల్పాహారంలో భాగంగా ఓట్స్ తీసుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్‌లో సపోనిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలైన ఎక్జిమా, సోరియాసిస్ వంటి వాటిని దూరం చేస్తాయి

ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె ఇటీవల

తొలివార్త
RNI : TGTEL/25/A0357
గురువారం 22 - 10 - 2026

# తాత ధీరూభాయ్ బాటలో ఆకాశ్ అంబానీ

**జియో ఐపీఓతో సరికొత్త చరిత్ర సృష్టిస్తారా**

**భారతదేశంలోనే ఇప్పుడు అందరి దృష్టి జియో పబ్లిక్ ఇష్యూపైనే ఉంది**

**ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 2.5 లక్షల కోట్లకుపైగా బిడ్స్ వచ్చాయి**

**దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం**



ఇన్వెస్టర్లు ఎంతగానో ఎదురుచూసిన సమయం రానే వచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ సబ్సిడరీ జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 21నే ప్రారంభం కానుంది. భారత స్టాక్ మార్కెట్ చరిత్రలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా జియో ఐపీఓ నిలిచే అవకాశం ఉంది. అందుకే దీని పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే ఐపీఓకు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రికార్డు స్థాయిలో రూ.2.50 లక్షల కోట్ల విలువైన బిడ్స్ రావడం సంస్థపై ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది. మరోవైపు జియో మేనేజింగ్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ, తన తాత ధీరూభాయ్ అంబానీ సృష్టించిన పెట్టుబడిదారుల సంబంధాన్ని మళ్లీ బలోపేతం చేయాలని ప్రయత్నిస్తున్నారు. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ సోమవారం రోజు యాంకర్ బుక్‌ను అందుబాటులోకి తీసుకురాగా, అనూహ్య స్పందన లభించింది. సుమారు రూ.8,110 కోట్ల యాంకర్ బుక్‌కు అందుబాటులో ఉన్న షేర్ల కంటే 30 రెట్లకుపైగా రెస్పాన్స్ అందుకోవడం విశేషం. రూ.8,110 కోట్లకుగానూ ఏకంగా రూ.2.5 లక్షల కోట్ల విలువైన బిడ్స్ దాఖలయ్యాయి. అయితే మొత్తం 212 మంది యాంకర్ ఇన్వెస్టర్లకు రూ.8,109.85 కోట్ల విలువైన షేర్లను కేటాయించింది. ఇక్కడ ఒక్కో షేరును అప్పర్‌ప్రైస్ బ్యాండ్ అయిన రూ.1,119 చొప్పున ఇచ్చింది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు (గ×జ) దాదాపు రూ.500 కోట్ల విలువైన షేర్లు కేటాయించారు. దేశీయ మ్యూచువల్ ఫండ్లకు సుమారు రూ.2,784.96 కోట్ల విలువైన షేర్లు దక్కాయి. ఇక రిటైల్, ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోసం అక్టోబర్ 21న జియో ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కానుంది. లాస్ట్ డేట్ అక్టోబర్ 23. ఒక్కో షేరు ధరను రూ.1,065 నుంచి రూ.1,119 మధ్య నిర్ణయించింది. ఈ ధర ప్రకారం చూస్తే జియో ప్లాట్‌ఫామ్స్ మార్కెట్ వాల్యుయేషన్ రూ.10 లక్షల కోట్లకుపైనే ఉంటుందని తెలుస్తోంది. ఐపీఓ ద్వారా రూ.30,213 కోట్ల మేర నిధుల్ని సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకుంది. 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ రూ.27,870 కోట్ల నిధుల్ని సమీకరించగా ఇప్పుడు దానిని జియో అధిగమించి భారత్‌లోనే అతిపెద్ద ఐపీఓగా అవతరించనుంది. ఈ ఐపీఓలో భాగంగా ఓఎఫ్ఎస్ (ఆఫర్ ఫర్ సేల్) లేదు. పూర్తిగా కొత్త షేర్లను జారీ చేస్తున్నారు. ఐపీఓలో వచ్చే నిధుల్ని మెజార్టీ భాగం రుణాలు తిరిగి చెల్లించడానికి, మిగతా మొత్తం సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. ఈ ఐపీఓ ప్రచారంలో భాగంగా ఆకాశ్ అంబానీతో పాటు ఆయన ట్విన్ సిస్టర్ ఇషా అంబానీ, ప్రముఖ బ్యాంకర్ ఉదయ్ కోటక్ కీలక పాత్ర పోషిస్తున్నారు. గుజరాత్ నుంచి వచ్చిన బ్రోకర్లు, పెట్టుబడిదారులతో శనివారం ముంబయిలో జరిగిన సమావేశంలో ఆకాశ్ 'జై శ్రీకృష్ణ' అంటూ గుజరాతీ భాషలో తన ప్రసంగాన్ని ప్రారంభించి ఆకట్టుకున్నారు. దాదాపు 50 ఏళ్ల కిందట 1977లో తన తాత ధీరూభాయ్ అంబానీ రిలయన్స్ ఇండస్ట్రీస్‌ను పబ్లిక్ ఇష్యూకు తీసుకెళ్లి, సాధారణ పౌరుల్ని కూడా ఈక్విటీ ఇన్వెస్టర్లుగా మార్చి, పెట్టుబడి సంస్కృతికి ప్రాణం పోసిన సెంటిమెంట్‌ను ఇప్పుడు ఆకాశ్ పునరావృతం చేస్తున్నారు. ముందుగా కంపెనీ ఆర్థిక వివరాల్ని వివరించి, గుజరాత్ వ్యాపార సంప్రదాయాన్ని, రిలయన్స్‌కు ఆ రాష్ట్రంతో ఉన్న అనుబంధాన్ని ప్రస్తావిస్తూ పెట్టుబడిదారులను ఆకర్షించే ప్రయత్నం చేశారు. 1977లో ధీరూభాయ్ అంబానీ కూడా రిలయన్స్‌ను లిస్టింగ్‌కు తీసుకొచ్చినప్పుడు సుమారు 58 వేల మంది పెట్టుబడిదారుల నుంచి రూ.2.8 కోట్లు సమీకరించారు. తర్వాత సాధారణ ప్రజల్లో షేర్లపై ఆసక్తి పెరగడానికి రిలయన్స్ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు అదే వారసత్వాన్ని జియో ద్వారా కొనసాగించాలని ఆకాశ్ చూస్తున్నారు. ఈ ప్రచారంలో భాగంగా ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక కేంద్రాల్లో 60కిపైగా పెట్టుబడిదారుల సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. ఇక 2026 జూన్ నాటికి జియోకు మొత్తం 53.33 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారు. దేశంలోని మొత్తం డేటా వినియోగంలో జియో వాటానే దాదాపు 60 శాతంగా ఉంది. మొబైల్ సేవలతో పాటుగా బ్రాడ్‌బ్యాండ్, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్, క్లౌడ్, ఇతర డిజిటల్ సేవల్లోనూ కంపెనీ విస్తరించింది. అయితే మార్కెట్ పరిస్థితులు కంపెనీ సవాల్ విసురుతున్నాయి. అంతర్జాతీయ చమురు సరఫరా వ్యవస్థలో అంతరాయాలు, రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా ఒత్తిడి వంటి అంశాలు రిలయన్స్ చమురు శుద్ధి వ్యాపారంపై ప్రభావం చూపుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే రిలయన్స్ షేర్లు ఈ ఏడాదిలో ఇప్పటివరకు 23 శాతం వరకు పడిపోవడం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉండగా, శాటిలైట్ ఇంటర్నెట్ సేవల విషయంలో ఇటీవల స్టార్‌లింక్ అధినేత ఎలాన్ మస్క్, ముకేశ్ అంబానీ మధ్య వివాదం కూడా చర్చనీయాంశమైంది. భారత్‌లో స్టార్‌లింక్ ప్రవేశాన్ని అడ్డుకుంటున్నారని మస్క్ ఆరోపించగా, జియో మాత్రం శాటిలైట్ కమ్యూనికేషన్లలో పోటీని స్వాగతిస్తున్నట్లు తెలిపింది. ఐపీఓకు ముందు ఈ అంశం కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక ముకేశ్ అంబానీ తన వ్యాపార సామ్రాజ్యంలో బాధ్యతల్ని తదుపరి తరానికి అప్పగించే క్రమంలో ఆకాశ్ అంబానీకి జియో, ఇషా అంబానీకి రిలయన్స్ రిటైల్, అనంత్ అంబానీకి ఇంధన వ్యాపారాల బాధ్యతలు కేటాయిస్తున్నారు. ఈ నేపథ్యంలో జియో ఐపీఓ ఆకాశ్ నాయకత్వానికి, కంపెనీ భవిష్యత్తు వృద్ధికి కీలక పరీక్షగా నిలవనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి వచ్చిన భారీ స్పందన సానుకూల సంకేతమే అయినప్పటికీ, సాధారణ పెట్టుబడిదారుల స్పందన, లిస్టింగ్ తర్వాత షేరు పనితీరు ఎలా ఉంటాయన్నది వేచి చూడాలి.

# డబ్బు మీదే.. కానీ ఆర్థిక సలహాదారు ఎప్పుడు అవసరం

**పెట్టుబడి యాప్‌లు పెరిగినా.. కొన్ని ఆర్థిక విషయాల్లో నిపుణుల సలహా అవసరమే**

**బహుళ పెట్టుబడులు, సంక్లిష్ట లక్ష్యాలను ఒకే వ్యూహంతో నడిపించేందుకు..**

**మార్కెట్ ఒడిదొడుకుల్లో భావోద్వేగ నిర్ణయాలను నివారించడానికి..**

**సరైన అడ్వైజర్‌ను ఎంచుకోవడం కీలకమంటున్న ఆర్థిక నిపుణులు**



ప్రస్తుత డిజిటల్ యుగంలో ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, ఆన్‌లైన్ టూల్స్ అందుబాటులోకి రావడంతో సొంతంగా ఆర్థిక వ్యవహారాలు చూసుకోవడం సులభమైంది. అయినప్పటికీ, కొన్ని సంక్లిష్ట పరిస్థితుల్లో వృత్తిపరమైన ఆర్థిక సలహాదారుల మార్గదర్శకత్వం ఎంతో మేలు చేస్తుంది. ఎలాంటి సందర్భాల్లో వారిని సంప్రదించాలో, సరైన వారిని ఎలా ఎంచుకోవాలో ఆర్థిక నిపుణులు వివరిస్తున్నారు. చాలామందికి స్టాక్స్, మ్యూచువల్ ఫండ్స్, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బీమా పాలసీల రూపంలో పలు పెట్టుబడులు ఉంటాయి. కానీ వీటన్నింటికీ ఒక సమన్వయ వ్యూహం లేకపోతే ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడం కష్టమవుతుంది. ఇలాంటి సమయంలో ఒక ఆర్థిక సలహాదారు.. మీ ఆదాయం, అప్పులు, రిస్క్ తీసుకునే సామర్థ్యం వంటివి విశ్లేషించి, రిటైర్మెంట్‌తో పాటు ఇతర మైలురాళ్ల కోసం ఒక పక్కా ప్రణాళికను రూపొందిస్తారు. ఇంటి రుణం, పిల్లల ఉన్నత విద్య, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల బాగోగులు, రిటైర్మెంట్ ప్లానింగ్ వంటివి ఒకేసారి వచ్చిపడినప్పుడు ఆర్థిక నిర్వహణ మరింత సంక్లిష్టంగా మారుతుంది. ఇలాంటి పరస్పర సంబంధమున్న నిర్ణయాలను సమన్వయం చేయడానికి నిపుణుల సలహా అవసరం. అలాగే, మార్కెట్ ఒడిదొడుకుల సమయంలో చాలామంది భావోద్వేగాలకు లోనై భయంతో అమ్మేయడం (పానిక్ సెల్లింగ్) లేదా లాభాల వెంట పరుగెత్తడం వంటివి చేస్తుంటారు. ఇలాంటి సందర్భాల్లో దీర్ఘకాలిక వ్యూహాలకు కట్టుబడి ఉండేలా అడ్వైజర్లు భరోసా ఇస్తారు. వారసత్వంగా వచ్చిన ఆస్తి, వ్యాపార లాభాలు, పెద్ద మొత్తంలో బోనస్ లేదా రిటైర్మెంట్ డబ్బు చేతికి అందినప్పుడు.. వాటిని లిక్విడిటీ, గ్రోత్ మధ్య ఎలా కేటాయించాలో నిర్ణయించడం కూడా కీలకమే. నామినేషన్ల అప్‌డేట్, బీమా పాలసీల సమీక్ష, పోర్ట్‌ఫోలియో రీబ్యాలెన్సింగ్ వంటి సాధారణ పనులను కూడా నిర్లక్ష్యం చేయకుండా చూడటంలో వారి సహాయం ఉపయోగపడుతుంది. ఆగస్టు 2026 నాటి గణాంకాల ప్రకారం, సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) వద్ద 1,000 మందికి పైగా రిజిస్టర్డ్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు (ఆర్ఐఏలు) ఉన్నారు. వీరు తప్పనిసరిగా తమ క్లయింట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలి. అడ్వైజర్‌ను ఎంచుకునే ముందు వారు ఫీజు మాత్రమే తీసుకుంటారా (ఫీ-ఓన్లీ) లేక కమిషన్ ఆధారంగా పనిచేస్తారా (కమిషన్-బేస్డ్) అని స్పష్టత తీసుకోవాలి. అలాగే, అందించే సేవలు, ఏవైనా ఉత్పత్తుల అమ్మకాలపై ప్రోత్సాహకాలు ఉన్నాయేమో అడిగి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఫైనాన్షియల్ అడ్వైజర్‌ను నియమించుకోవడం అంటే మీ డబ్బుపై నియంత్రణ కోల్పోవడం కాదు, ఇదొక భాగస్వామ్యం లాంటిది. వారి సాయంతో సాధారణ తప్పులను నివారించి, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# ఫ్యామిలీ 'హెల్త్ ఇన్సూరెన్స్' ఎంత ఉండాలి

**సరైన బీమా కవరేజీ ఎంచుకోండిలా!**

**హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారా**

**ఎంత కవరేజీ ఉంటే మీ ఫ్యామిలీకి సేఫ్!**



నేటి రోజుల్లో హెల్త్ ఇన్సూరెన్స్ అవసరం గురించి చాలా మందికి తెలిసిందే. అలాగని, మీకు మీ ఫ్యామిలీకి ఏదో ఒక మొత్తానికి ఇన్సూరెన్స్ ఉంటే సరిపోదు. మీ కుటుంబ వైద్య అవసరాలను బట్టి మీరు బీమా మొత్తాన్ని నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. ఎందుకంటే, నిరంతరం పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా, ఈ రోజు సరిపోతుందని అనిపించే బీమా మొత్తం ఫ్యూచర్‌లో మీ చిన్న వైద్య చికిత్స అవసరాలకు కూడా సరిపోకపోవచ్చంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, హెల్త్ ఇన్సూరెన్స్‌ను తీసుకునేటప్పుడు సరైన బీమా హామి మొత్తాన్ని ఎంచుకోవాలని చెబుతున్నారు. మరి, పూర్తి ఆరోగ్య రక్షణ కోసం ఆదాయం, వయసు, ఫ్యామిలీ మెంబర్స్ ఆధారంగా సరైన హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఎంత ఉంటే సరిపోతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం. ప్రస్తుతం దేశంలోని ఒక సగటు ఫ్యామిలీకి రూ.10 లక్షల బీమా కవరేజీ సరిపోతుందని ప్రాథమిక అంచనాగా చెబుతున్నారు బీమాకు సంబంధించిన మార్కెటింగ్ ప్రతినిధులు. కానీ, పెరుగుతున్న వైద్య ద్రవ్యోల్బణం తీరును బట్టి చూస్తే ఈ మొత్తం సరిపోకవచ్చంటున్నారు. ఎందుకంటే, ఇండియాలో వైద్య ద్రవ్యోల్బణం ఏడాదికి 12 నుంచి 13 శాతంగా ఉంటుందని చెబుతున్నారు. ఏళ్ల తరబడి మెడికల్ ట్రీట్‌మెంట్ ఖర్చులు నిరంతరం పెరుగుతున్నందున, మెట్రో నగరాల్లో కొద్దికాలం ×జఖలో ఉండడానికి లేదా ఒక సాధారణ సర్జరీకి కూడా రూ.6 నుంచి 8 లక్షల వరకు ఖర్చు అవ్వొచ్చంటున్నారు. అధునాతన ట్రీట్‌మెంట్స్ వల్ల హాస్పిటల్ బిల్లులు పెరుగుతున్నందున, చాలా ఇన్సూరెన్స్ కంపెనీలు ఇప్పుడు రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్‌ను ఒక ప్రాథమిక పరిమితిగా పరిగణిస్తున్నారు. కాబట్టి, కొనుగోలుదారులు ముందుగానే తమ పాలసీలో సూపర్ టాప్-అప్‌లను చేర్చుకోవాలని సూచిస్తున్నారు. వయసు, నగరం, జీవనశైలి మొదలగువాటిని పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు బీమా మార్కెటింగ్ నిపుణులు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని హెల్త్ ఇన్సూరెన్స్‌కు సంబంధించిన ప్రాథమిక భావన, ఆధునిక కాలంలో దాని ఇంపార్టెన్స్, ఒక నిర్దిష్ట పాలసీని ఎంచుకునే ముందు పరిగణించవలసిన అనేక కీలక అంశాలను తప్పక తెలుసుకోవాలని చెబుతున్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజీ ఎంత ఉండాలో అనే నిర్ణయం తీసుకునేటప్పుడు పాలసీదారుల వయసు చాలా ముఖ్యం. యువకుల్లో చాలా మంది పెద్దగా ఆరోగ్య సమస్యలు లేకుండా ఉంటారు. మీరు యువకులై ఉండి, గ్రూప్ హెల్త్ ఇన్సూరెన్స్ అందించే కంపెనీల్లో వర్క్ చేస్తున్నట్లయితే, తక్కువ బీమా మొత్తాన్ని ఎంచుకోవచ్చంటున్నారు నిపుణులు. అయితే, మీ వయసు 40 ఏళ్లు దాటిన ఉంటే, ఇన్సూరెన్స్ మొత్తం మీ వార్షిక ఇన్‌కమ్‌కు కనీసం 3 రెట్లు ఉండడం మంచిదంటున్నారు. అంటే, మీకు సంవత్సరానికి రూ.6 లక్షల వరకు వస్తున్నట్లయితే, రూ.18 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు కవరేజీ ఉండడం సరైన నిర్ణయమంటున్నారు. వృద్ధుల(75 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఏజ్ ఉన్న వ్యక్తులు)కు ముఖ్యంగా మెట్రో నగరాల్లో రూ.10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ సరిపోకపోవచ్చంటున్నారు నిపుణులు. అలాంటి వారు ఆరోగ్య నిపుణులతో చర్చించి రూ.15 నుంచి 25 లక్షల కవరేజ్ పరిధిని లేదా బేస్ ం సూపర్ టాప్-అప్‌ను పరిగణించడం మేలు అంటున్నారు. భారత్ అంతటా ఆరోగ్య సంరక్షణ ఖర్చులు ఒకేలా లేవని గుర్తుంచుకోవాలి. చిన్న పట్టణాలతో పోల్చితే మెట్రో నగరాల్లో వైద్య ఖర్చులు అధికంగా ఉండే ఛాన్స్ ఉంటుంది. పెద్ద పట్టణంలోనూ చికిత్స ఖర్చులను భరించడానికి మీ బీమా కవరేజ్ సరిపోయేలా చూసుకోవాలి. రోబోటిక్ సర్జరీలు, హాస్పిటల్ రూమ్ ఛార్జీలు, అధునాతన స్కానర్లు వంటి వాటికి విలేజెస్‌తో పోల్చితే మెట్రో నగరాల్లో ఖర్చు చాలా ఎక్కువ. అందుకే, ఆరోగ్య బీమా కవరేజీని నిర్ణయించేటప్పుడు ఒక వ్యక్తికి సంబంధించిన హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్, కుటుంబ కవరేజ్‌తో పాటు నగర వైద్య ఖర్చులనూ తప్పక గమనించాలని చెబుతున్నారు నిపుణులు. సంపాదించే వ్యక్తిపై భార్య, పిల్లలు ఆధారపడి ఉంటే, ప్రాథమికంగా రూ.10 నుంచి 20 లక్షల ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్ ఉంటే సరిపోవచ్చంటున్నారు. అయితే, అదే ఫ్యామిలీలో సీనియర్ సిటిజన్లు ఉంటే వారికి రూ.20 నుంచి 25 లక్షల(క్రిటికల్ ఇల్‌నెస్ కవరేజ్‌తో సహా) హామీ మొత్తం ఉండేలా చూసుకోవడం మంచిదంటున్నారు. విస్తృతమైన క్యాష్‌లెస్ హాస్పిటల్ నెట్‌వర్క్ ఉన్న ప్లాన్‌ను ఎంచుకోవాలంటున్నారు. ప్లాన్‌లో క్లెయింలపై లిమిట్స్ లేదా కో-పేమెంట్ నిబంధనలు ఉన్నాయో లేదో చెక్ చేయాలి. తక్కువ వెయిటింగ్ పీరియడ్ ఉన్న ప్లాన్ కోసం చూడాలని చెబుతున్నారు నిపుణులు. వృద్ధాప్యంలో ఉన్నోళ్లు త్వరగా అనారోగ్యానికి గురయ్యే ఛాన్స్ ఎక్కువ. కాబట్టి, హెల్త్ ఇన్సూరెన్స్‌లో వృద్ధుల కోసం కవరేజీ మొత్తాన్ని నిర్ణయించేటప్పుడు వారి వైద్య చరిత్ర, ప్రస్తుత జీవనశైలి, వ్యక్తిగత ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. సీనియర్ సిటిజన్లకు యువతతో పోలిస్తే ప్రీమియం ఎక్కువే ఉండొచ్చు. అది కూడా పరిగణనలోకి తీసుకోవాలంటున్నారు. చివరిగా మీరు గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే, ప్రతి ఒక్కరి వైద్య అవసరాలు ఒకేవిధంగా ఉండవు. హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు చాలా సంవత్సరాలుగా ఈ విషయాన్ని గమనిస్తూ వస్తున్నాయి. వ్యక్తుల ప్రత్యేక వైద్య అవసరాలను తీర్చడం కోసం, వారు 'రైడర్స్'(తీఅఎవతీం) రూపంలో అదనపు ఫెసిలిటీలను అందిస్తున్నారు. అవసరాన్ని బట్టి, ఇన్సూరెన్స్ పాలసీని మరింత సమర్థవంతంగా, సమగ్రంగా మార్చుకోవడానికి ఎవరైనా ఈ రైడర్లను ఎంచుకోవచ్చంటున్నారు నిపుణులు.

# మూడేళ్లలో రెట్టింపు టార్గెట్.. భారత్‌తో 500 బిలియన్ డాలర్ల వాణిజ్యమే అమెరికా లక్ష్యం

**ప్రస్తుతం ఇరు దేశాల మధ్య 240 బిలియన్ డాలర్ల వాణిజ్యం**

**ట్రంప్, మోదీ మధ్య చర్చల్లో ఈ లక్ష్యానికి కట్టుబడి ఉన్నట్లు స్పష్టీకరణ**

**సెమీకండక్టర్లు, రక్షణ, ఇంధన రంగాలపై ప్రత్యేక దృష్టి అన్న రాయబారి సెర్జియో గోర్**

**ముంబైలోనే 500కు పైగా అమెరికన్ కంపెనీలు ఉన్నాయని వెల్లడి**



భారత్, అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అమెరికా ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. రాబోయే మూడేళ్లలో ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని 500 బిలియన్ డాలర్లకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఇది రికార్డు స్థాయిలో 240 బిలియన్ డాలర్లుగా ఉంది. అంటే.. ప్రస్తుత వాణిజ్యాన్ని రెట్టింపు కంటే ఎక్కువగా చేయాలనేది అమెరికా ప్రణాళిక. ముంబైలో జరిగిన 'ఫ్రీడమ్ 250' కార్యక్రమంలో భారత్‌లో అమెరికా రాయబారి సెర్జియో గోర్ ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య జరిగిన చర్చల్లో ఈ వాణిజ్య లక్ష్యంపై ఇరు నేతలు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారని సెర్జియో గోర్ గుర్తుచేశారు. ఈ 500 బిలియన్ డాలర్ల లక్ష్యాన్ని అధిగమించడంపై అమెరికా ప్రత్యేకంగా దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా సెమీకండక్టర్లు, కీలక ఖనిజాలు, ఇంధనం, రక్షణ, సూపర్‌ఇంటెలిజెన్స్ వంటి వ్యూహాత్మక రంగాలలో వాణిజ్యాన్ని భారీగా విస్తరించాలని భావిస్తున్నట్లు వివరించారు. భారత్, అమెరికా మధ్య సంబంధం కేవలం వాణిజ్యానికే పరిమితం కాదని, సముద్ర గర్భంలోని మౌలిక సదుపాయాల నుంచి అంతరిక్షం వరకు విస్తరించిందని రాయబారి గోర్ అభివర్ణించారు. భారత ఆర్థిక వ్యవస్థపై తమకున్న అపారమైన విశ్వాసానికి ముంబై నగరంలోనే 500కు పైగా ప్రధాన అమెరికన్ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహించడమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా మాట్లాడుతూ.. అనేక కీలకమైన అంశాలపై భారత్, అమెరికా మధ్య అసాధారణమైన ఏకాభిప్రాయం ఉందని, రెండు దేశాల మధ్య సమన్వయం బలంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ ప్రకటన ఇరు దేశాల మధ్య బలపడుతున్న ఆర్థిక, వ్యూహాత్మక భాగస్వామ్యానికి అద్దం పడుతోంది.

# రూపాయి పతనానికి ఇరాన్ యుద్ధం ఒక్కటే కారణం కాదు



అమెరికన్ డాలరుతో పోలిస్తే రూపాయి విలువ పతనం కావడానికి ఇరాన్ యుద్ధం, చమురు ధరల పెరుగుదలే ఏకైక కారణమని భావించడం సరికాదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అభిప్రాయపడ్డారు. సోమవారం రోజు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ముడి చమురు ధరలు ముఖ్యమైన అంశమే అయినప్పటికీ, గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ కూడా కీలక కారణం అని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ కారణాలు రెండూ మూలధన ప్రవాహాలపై ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు. దీని కారణంగానే రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోందని తెలిపారు. 'ఇరాన్ సంఘర్షణ, చమురు ధరల పెరుగుదల వల్ల రూపాయి బలహీనపడిందని భావించడం భ్రమే అవుతుంది. అంతర్జాతీయ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాక రూపాయి మళ్లీ బలపడుతుందని భావించడం అనేది సమస్యను తప్పుగా అంచనా వేయడమే. ఇక్కడ రూపాయి పతనానికి ఎన్నో అంశాలు కారణంగా ఉన్నాయి.' సోమవారం ట్రేడింగ్‌లో రూపాయి మారకం విలువ డాలరుతో పోలిస్తే స్వల్పంగా 3 పైసలు తగ్గి రూ. 94.92 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్లు పతనం కావడం, ముడి చమురు ధరలు తిరిగి పెరగడం రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. అయితే ఈ పరిణామాలు మాత్రమే రూపాయి బలహీనతకు కారణాలుగా చూడొద్దని సుబ్బారావు చెప్పుకొచ్చారు. దేశీయ మార్కెట్ పరిస్థితులు అదే విధంగా, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడుల విధానంలో మార్పులు రెండూ విదేశీ పెట్టుబడుల నిరంతర ఉపసంహరణకు కారణాలు అని వివరించారు ఆర్బీఐ మాజీ గవర్నర్. భారతీయ కుటుంబాలు షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడం దేశీయ మార్కెట్లకు మద్దతుగా నిలిచిందని చెప్పిన సుబ్బారావు- ఈ పెట్టుబడుల కారణంగా కొన్ని ఆస్తుల విలువలు పెరిగి, మార్కెట్ అంచనాలు గరిష్ఠ స్థాయిలకు చేరుకున్నాయని వివరించారు. వివిధ దేశాల్లో వచ్చే పెట్టుబడి రాబడుల్ని పోల్చి చూస్తే , విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు ప్రస్తుతం భారత మార్కెట్ అధిక వాల్యుయేషన్ల కారణంగా పరిమిత లాభాలనే అందిస్తున్నాయని పేర్కొన్నారు. అందుకే ఇతర మార్కెట్లతో పోలిస్తే భారత్ ఖరీదైన పెట్టుబడి మార్కెట్‌గా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చూస్తే అమెరికాలోని పెద్ద టెక్నాలజీ కంపెనీలకు సంబంధించిన కృత్రిమ మేధ రంగం భారీగా పెట్టుబడుల్ని ఆకర్షిస్తోందని దువ్వూరి సుబ్బారావు చెప్పారు. సెమీకండక్టర్లు, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన సాంకేతికతలు వంటి రంగాలపై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. అమెరికా, తైవాన్, చైనా వంటి దేశాలకు ఈ రంగాల్లో ప్రాధాన్యం పెరుగుతోందని ఆర్బీఐ మాజీ గవర్నర్ అన్నారు. అయితే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్నప్పటికీ, కొన్ని కీలక సాంకేతిక రంగాల్లో వృద్ధి ఇంకా పరిమితి స్థాయిలోనే ఉందన్నారు. అందుకే ప్రపంచవ్యాప్తంగా ఈ పెట్టుబడులు ప్రవహిస్తున్న దిశ కూడా రూపాయిపై ఒత్తిడికి కారణమవుతోందని వివరించారు. భారత ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణాన్ని అడ్డుకునేందుకు ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ రెపో రేటును పెంచడం సరైన చర్యేనని సుబ్బారావు సమర్థించారు. ఇటీవల అక్టోబర్ సమీక్షలో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచి రెపో రేటును 5.25 శాతం నుంచి 5.50 శాతానికి చేర్చింది కేంద్ర బ్యాంకు. అమెరికా వడ్డీ రేట్లతో మన దేశ వడ్డీ రేట్లకు తగినంత వ్యత్యాసం ఉండేలా చూసుకోవడం కూడా రూపాయి మారకం విలువను కాపాడుకోవడంలో కీలకంగా ఉంటుందని, అందుకే ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చని అంచనా వేశారు. విదేశీ మారకాన్ని పెంచుకోవడానికి ఆర్బీఐ తీసుకొచ్చిన ఫారెన్ కరెన్సీ నాన్- రెసిడెంట్ పథకంపైనా ఆయన స్పందించారు. మార్కెట్ అనిశ్చితిని తాత్కాలికంగా అరికట్టేందుకు ఇది ఒక ఎమర్జెన్సీ ఫండ్ లేదా ఇన్సూరెన్స్ లాంటిదని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా రూపాయి బలపడాలంటే దేశీయంగా ఉత్పాదకతను పెంచడం, ఎగుమతుల్లో మరింత పోటీతత్వాన్ని మెరుగుపర్చడం, అత్యాధునిక సాంకేతికతల్లో స్వయం సమృద్ధి సాధించడం చాలా అవసరం అని ఆయన సూచించారు.

# ఐదు నెలల గరిష్ఠానికి ముడి చమురు ధరలు.. బ్యారెల్ 110 డాలర్లు దాటిన బ్రెంట్

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరగడం, గల్ఫ్ ప్రాంతంలో నౌకలపై దాడులు, సముద్ర రవాణా భద్రతపై ఆందోళనలతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మంగళవారం ఐదు నెలల గరిష్ఠ స్థాయికి చేరువయ్యాయి. ఇరాన్ చుట్టూ పెరుగుతున్న ఉద్రిక్తతలు, హౌతీ తిరుగుబాటుదారుల దాడులు కూడా ధరల పెరుగుదలకు కారణమయ్యాయి. అంతర్జాతీయ ప్రమాణమైన బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 53 సెంట్లు (0.48 శాతం) పెరిగి 110.08 డాలర్లకు చేరింది. అంతకుముందు సెషన్‌లో ఇది 110.70 డాలర్లను తాకింది. మే 20 తర్వాత ఇదే అత్యధిక స్థాయి. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) క్రూడ్ ధర కూడా 45 సెంట్లు (0.46 శాతం) పెరిగి బ్యారెల్‌కు 99 డాలర్లకు చేరుకుంది. యెమెన్‌లో సైనిక శిక్షణ కేంద్రంపై హౌతీ దాడులు, సౌదీ అరేబియాలోని ఇంధన కేంద్రాలు, విమానాశ్రయాలు, సైనిక స్థావరాలపై దాడులు చమురు ధరలకు మరింత ఊతమిచ్చాయి. ఈ ఏడాది ఇప్పటివరకు బ్రెంట్ ధర దాదాపు 80 శాతం పెరిగింది. అమెరికా-ఇరాన్ మధ్య విస్తరిస్తున్న ఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలకు అంతరాయాలు ఏర్పడటంతో ధరలపై ఒత్తిడి పెరిగింది. గత రెండు వారాల్లో కనీసం 18 నౌకలపై దాడులు జరిగినట్లు నౌకల కదలికలను పర్యవేక్షించే కెప్లర్ సంస్థ వెల్లడించింది. దీంతో చమురు ధరల్లో భద్రతాపరమైన రిస్క్ ప్రీమియం కొనసాగుతోంది. అయితే, గల్ఫ్ దేశాల నుంచి చమురు ఎగుమతులు క్రమంగా పుంజుకుంటున్నాయి. యుద్ధానికి ముందున్న స్థాయిలో ప్రస్తుతం ముడి చమురు సరఫరాలు దాదాపు 80 శాతానికి చేరుకున్నాయని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ పేర్కొన్నట్లు వార్తలు వెల్లడించాయి. ఇరాక్ ఈ నెలలో రోజుకు 34 లక్షల బ్యారెళ్లకు పైగా ముడి చమురును ఎగుమతి చేసినట్లు ఆ దేశ చమురు మంత్రి తెలిపారు. దసరా సందర్భంగా దేశీయ కమోడిటీ ఎక్స్ఛేంజీల్లో ఉదయం ట్రేడింగ్ నిలిచిపోయింది. ఎంసీఎక్స్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లావాదేవీలు జరగవు. సాయంత్రం 5 గంటల నుంచి బంగారం, వెండి, ముడి చమురు, ఇతర లోహాల్లో ట్రేడింగ్ తిరిగి ప్రారంభమవుతుంది. బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మాత్రం రోజంతా స్టాక్ మార్కెట్ లావాదేవీలు నిలిపివేశారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
www.tolivartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivartha.com

గురువారం 22 - 10 - 2026



## మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు..!

అగ్ర కథానాయకుడు వెంకటేశ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'ఆదర్శకుటుంబం --'ాఖ 47'.. అనే ప్రకటన వచ్చిన నాటినుంచీ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మొదలయ్యాయి. అత్యంత వినోదాత్మకంగా, కుటుంబ అనుబంధాలు, భావోద్వేగాలతో కూడిన కథాంశంతో త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ(చినబాబు) నిర్మిస్తున్నారు. మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా సోమవారం ఈ సినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'మాలా వచ్చా చూడు.. చాలా తెచ్చా పాలు.. నలగాలీ పూలూ ఒళ్లు.. అరవాలీ మంచం కోళ్లు' అంటూ సాగే ఈ రొమాంటిక్ మాస్ గీతాన్ని వెంకటేశ్, నివేదా పేతురాజ్‌లపై చిత్రీకరించారు. ఈ పాటలో వెంకీ, నివేదాల స్క్రీన్ ప్రెజన్స్, కెమిస్ట్రీ, ఉత్సాహభరితమైన వారి అభినయం పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటను తమన్ స్వరపరచగా, ధనుంజయ్ సీపాన, రణినారెడ్డి ఆలపించారు. భాను మాస్టర్ నృత్య రీతుల్ని సమకూర్చారు. త్వరలోనే ట్రైలర్ విడుదల కానున్నది. శ్రీనిధిశెట్టి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రవి కె.చంద్రన్.



## నాని బ్లడీ రోమియో షూటింగ్ షురూ..

### ఇంతకీ లొకేషన్ ఎక్కడో తెలుసా..?

రీసెంట్‌గా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ప్యారడైజ్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. అక్టోబర్ 22న నెట్‌ఫ్లిక్స్‌లో కూడా సందడి చేయబోతుంది. కాగా ఇక తన నెక్స్ట్ మూవీ బ్లడీ రోమియో (దీశ్రీశీసీఎం =శీఎవశీ)పై ఫోకస్ షిఫ్ట్ చేశాడు నాని. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న షూటింగ్ టైం రానే వచ్చింది. ఫిలింనగర్ సర్కిల్ సమాచారం ప్రకారం దేశరాజధాని నగరం ఢిల్లీలో బ్లడీ రోమియో షూటింగ్ మొదలైంది. ఢిల్లీలో వారంపాటు ఈ తొలి షెడ్యూల్ కొనసాగనుందట. ఢిల్లీ షూటింగ్ తర్వాత నాని టీం నెక్స్ట్ షెడ్యూల్ కోసం హైదరాబాద్‌కు పయనం కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇదిలా ఉంటే ఇంతకీ నానితో రొమాన్స్ చేయబోయే భామ ఎవరనేది ఇంకా సస్పెన్స్‌లోనే పెట్టేశారు మేకర్స్.. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తున్నాడు. మేకర్స్ ఈ మూవీని 2027 వేసవి కానుకగా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. నాని ఈ సారి సూపర్ స్టైలిష్‌గా కనిపించబోతున్నట్టు బ్లడీ రోమియో టీం ఇటీవలే రిలీజ్ చేసిన వీడియో ద్వారా క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. నాని ఇందులో గ్యాంగ్‌స్టర్ నుంచి చెఫ్‌గా మారిన వ్యక్తిగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. స్టైలిష్ హెయిర్ అండ్ బ్లాక్ గూగుల్స్ లో మేకోవర్ అయిన నాని లుక్‌తోపాటు సుజీత్ టీం ఫుడ్ ట్రక్‌పై.. దీశ్రీశీసీఎం =శీఎవశీ.. ఎఫ్రవ ఖఓఎఫ్రవఅ ాజూవఅ ాశీశీఅ అని రాసిన వీడియోను షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది.

## 'జైలర్ 2' బాక్సాఫీస్ సునామీ.. మూడు రోజుల్లోనే రూ.317 కోట్లకు పైగా వసూళ్లు!




సూపర్‌స్టార్ రజనీకాంత్ మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' థియేటర్లలో భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలైన తొలి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంటూ బాక్సాఫీస్ వద్ద రికార్డుల దిశగా సాగుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.317.15 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది.ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'జైలర్ 2' తొలి వారాంతంలోనే భారీ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ లెక్కలు చెబుతున్నాయి. ముఖ్యంగా తమిళనాడులో రజనీకాంత్‌కు ఉన్న క్రేజ్ ఈ సినిమాకు పెద్ద బలంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ సినిమాకు మంచి స్పందన లభిస్తుండటంతో పలు ప్రాంతాల్లో థియేటర్లు ప్రేక్షకులతో సందడిగా కనిపిస్తున్నాయి. అందుబాటులో ఉన్న వసూళ్ల అంచనాల ప్రకారం, మూడు రోజుల్లో భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్, రూ.144.60 కోట్ల నెట్ వసూళ్లు నమోదయ్యాయి. విదేశీ మార్కెట్లలోనూ సినిమా మంచి ప్రదర్శన కనబరుస్తుండటంతో ప్రపంచవ్యాప్త వసూళ్లు రూ.317.15 కోట్లకు చేరినట్లు సమాచారం. శనివారం ఒక్కరోజే దేశవ్యాప్తంగా 14,604 షోల ద్వారా 'జైలర్ 2' రూ.47.8 కోట్ల నెట్ వసూళ్లు సాధించినట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. ప్రాంతాలవారీగా వసూళ్ల వివరాలు ఇలా ఉన్నాయి. తమిళనాడు 7,802 షోల ద్వారా రూ.34.6 కోట్ల నెట్ వసూళ్లు, తెలుగు రాష్ట్రాలు 2,100 షోల ద్వారా రూ.8.50 కోట్ల నెట్ వసూళ్లు, ఉత్తర భారతదేశంలో 4,554 షోల ద్వారా రూ.4.25 కోట్ల నెట్ వసూళ్లు, కర్ణాటకలో కన్నడ వెర్షన్ ద్వారా 148 షోలతో రూ.45 లక్షల నెట్ వసూళ్లు సాధించినట్టు తెలుస్తుంది. ఈ లెక్కలను బట్టి తమిళనాడులో సినిమా ప్రభావం ఎంత బలంగా ఉందో అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాల్లోనూ గణనీయమైన వసూళ్లు నమోదవడం చిత్ర బృందానికి ఊరటనిచ్చే అంశం. భారతదేశంతో పాటు విదేశీ మార్కెట్లలోనూ 'జైలర్ 2' మంచి వసూళ్లు సాధిస్తున్నట్లు సమాచారం. అమెరికా, బ్రిటన్, గల్ఫ్ దేశాలు, ఆస్ట్రేలియా, మలేషియా వంటి ప్రాంతాల్లో సినిమాకు ఆదరణ లభిస్తోంది. మూడో రోజు ఒక్కరోజే విదేశాల్లో రూ.47.5 కోట్ల గ్రాస్ వసూళ్లు వచ్చినట్లు ట్రేడ్ నివేదికలు పేర్కొంటున్నాయి.దీంతో ఇప్పటివరకు ఓవర్సీస్ మార్కెట్‌లో మొత్తం గ్రాస్ వసూళ్లు రూ.147.50 కోట్లకు చేరినట్లు అంచనా. భారతదేశంలో రూ.169.65 కోట్ల గ్రాస్ వసూళ్లు కలిపితే ప్రపంచవ్యాప్తంగా మొత్తం రూ.317.15 కోట్ల గ్రాస్ నమోదైనట్లు సమాచారం.

## రాపో ప్రపంచంలోకి రితేశ్ దేశ్‌ముఖ్



హీరో రామ్ పోతినేని స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'ాూాూ 23'(వర్కింగ్ టైటిల్). దర్శకునిగా రామ్ డెబ్యూ సినిమా కావడంతో దాదాపు వందకోట్ల నిర్మాణ వ్యయంతో నిర్మాత కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది. ఇదిలావుంటే.. ఇందులోని ఓ కీలక పాత్రను బాలీవుడ్ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్ పోషిస్తున్నారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్‌లో కూడా ఆయన పాల్గొన్నట్టు చిత్రబృందం సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలియజేసింది. ఏక్ విలన్, రైడ్ 2, రాజా శివాజీ చిత్రాలతో అద్భుతమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న రితేశ్ దేశ్‌ముఖ్ తమ సినిమాలో భాగం కావడం పట్ల చిత్రబృందం ఆనందం వెలిబుచ్చింది. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో తీసిన ఓ వీడియోను కూడా విడుదల చేశారు. సినిమా కోసం నిర్మించిన భారీ సెట్‌నీ, రితేశ్ దేశ్‌ముఖ్ సెట్‌లోకి అడుగుపెడుతున్న దృశ్యాలను ఈ వీడియో పొందుపరిచారు. ఈ సినిమా ఓ సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందని, రితేష్ పాత్ర విభిన్నంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: తిరునవుక్కరసు, సంగీతం: సామ్ సీఎస్.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040